# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | మంగళవారం, 01 - అక్టోబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 59 | పేజీలు 08 | వెల : 6/-



# ఇవేం కూల్చివేతలు ?

- హైడ్రాపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం.. ప్రభుత్వ భూములను కాపాడే పద్ధతి ఇది కాదు
- తహశీల్దార్ చెబితే..చార్మినార్‌నూ కూల్చేస్తారా?
- రికార్డులు పరిశీలించకుండా కూల్చివేతకు యంత్రాలివ్వడమేంటి?
- ఆదివారం కూల్చివేతలు ఎలా చేపడతారు?
- రాజకీయ బాస్‌లు చెప్పినట్లు చేస్తే ఇబ్బందుల్లో పడతారు.. ఇలాగైతే జైళ్లకు పంపుతాం
- ఆదేశాలు పాటించకుంటే హైడ్రా జీవోపై స్టే
- పెద్దలను వదిలేసి.. పేదలను కొడుతున్నారు
- కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేస్తాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్, అమీన్‌పూర్ తహసీల్దార్ రాధపై ధర్మాసనం ఫైర్




**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

వివాదాస్పదంగా మారిన హైడ్రా పై హైకో ర్టు సోమవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై కోర్టు తీవ్రంగా మండిపడింది. రాజకీయ నాయకులు చెప్పినా, ఎవరు చెప్పినా రూల్స్ పాటించాల్సిందేనని హైకోర్టు స్పష్టం చేసింది. చార్మినార్ ఎ మ్మార్వో చెబితే, హైకోర్టును కూడా కూల్చేస్తారా? అని కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కరుడుగట్టిన నేరస్థుడికి కూడా ఆఖరి కోరిక చెప్పుకునే అవకాశం ఉంటుంది, బాధితులకు ఆ అవకాశం కూడా ఇవ్వకుండా సెలవు ది నాలలో కూల్చివేతలు చేపట్టడం ఏమిటని హైకోర్టు నిలదీసింది. గుక్క తిప్పుకోకుండా హైకోర్టు అడిగిన ప్రశ్నలకు హైడ్రా కమిషనర్ రంగానాథ్ సమాధానం చెప్పబోగా, మేము అడిగిన దానికే సమాధానం ఇవ్వాలని మందలించింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో జరిపిన కూల్చివేతలపై హైకోర్టు ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఈ మేరకు ఆ సంస్థ కమిషనర్ రంగనాథ్ వర్చువల్‌గా కోర్టుకు హాజరు కాగా అమీన్‌పూర్ తహసీల్దార్ నేరుగా హాజరయ్యారు. కోర్టులో విచారణ పెండింగ్‌లో ఉన్న భవనాన్ని ఎలా కూలుస్తారని తహసీల్దార్‌పై హైకోర్టు మండిపడింది. తహసీల్దార్ చెప్పిన సమాధానంపై సంతృప్తి చెందని హైకోర్టు ఆ తర్వాత 'హైడ్రా' కమిషనర్‌పై ప్రశ్నల వర్షం కురిపించింది. సెలవు దినాలలో కూల్చివేతలు జరపవద్దని గతంలో కోర్టు హెచ్చరించినా ఆ విషయాన్ని ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని ప్రశ్నించింది. కేవలం వారంతం శని, ఆదివారాలు, సూర్యాస్తమయం తరువాతే కూల్చివేతలు ఎందుకు చేపడుతున్నారని కోర్టు ప్రశ్నించింది. సెలవు రోజుల్లో నోటీసులు ఇచ్చి ఆ మరసటి రోజుననే అత్యవసరంగా కూల్చివేయడానికి కారణం ఏంటని ప్రశ్నించింది. అసలు రూల్స్ గురించి తెలుసా అని హైడ్రా కమిషనర్‌ను కోర్టు నిలదీసింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డి గ్రామపంచాయతీ పరిధిలో ఒక హాస్పిటల్ భవనం కూల్చివేత కు ఇచ్చిన నోటిసును సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కోర్టులో కేసు ఉన్నప్పటికీ పరిగణనలోకి తీసుకోకుండా కూడా అధికారులు అత్యుత్సాహంగా దూకుడుగా కూల్చివేతకు పాల్పడటాన్ని బాధితులు హైకోర్టు దృష్టికి తీసుకవచ్చారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు అమీన్‌పూర్ తహశీల్దార్, హైడ్రా కమిషనర్ హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. కోర్టు ఆదేశాల మేరకు తహశీల్దార్ కోర్టుకు హాజరు కాగా,



హైడ్రా కమిషనర్ వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రాజకీయ నేతలు చెప్పినా, మరేవ్వరు చెప్పినా రూల్స్ ప్రకారమే నడుచుకోవాలని కోర్టు గుర్తు చేసింది. రాజకీయ నేతలను, పై అధికారులను సంతృప్తి పరిచేందుకు అత్యుత్సాహంతో పనిచేయొద్దని హైకోర్టు హితవు పలికింది. కరుడుగట్టిన నేరస్థుడిని ఉరితీసే ముందు కూడా చివరి కోరిక అడుగుతారని ఈ సందర్భంగా గుర్తుచేసింది. అలాంటిది కూల్చే ముందు యజమానికి చివరి అవకాశం ఏమైనా ఇచ్చారా? అంటూ ప్రశ్నించింది. ప్రభుత్వ

మిగతా 8లో..

## అక్రమ మద్యం, గంజాయి కల్తీ కల్లుపై ఉక్కుపాదం



3లో..

- మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి
- మోర్తాడ్, భీంగల్, ఆర్మూర్ ఎక్సైజ్ స్టేషన్ల నూతన భవనాలకు ప్రారంభోత్సవాలు

## రాజకీయాలకు దేవుళ్లనైనా దూరంగా ఉంచండి



8లో..

- లడ్డూలో కల్తీ నెయ్యి వాడారనే బాబు వ్యాఖ్యలపై సుప్రీం ఆగ్రహం
- దర్యాప్తులపై ప్రభావం పడదా?
- కల్తీ నెయ్యి వాడారనడానికి ఎలాంటి ఆధారాల్లేవు
- సీఎం, టీటీడీ సీఈవో ప్రకటనలకు పొంతన లేదు
- లక్షలాది మంది భక్తుల మనోభావాలతో కూడిన అంశం
- తదుపరి విచారణ గురువారానికి వాయిదా

## మూసీ బాధితులు ఐక్యంగా పోరాడాలి

- రైతుల పోరాటంతో మోడీనే దిగొచ్చాడు
- బాధితులకు అండగా ఉంటాం
- బుల్డోజర్లకు అడ్డుగా నిలబడుతాం
- అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళ్తాం
- ముందు సీఎం రేవంత్‌రెడ్డి, సోదరుడు తిరుపతిరెడ్డి ఇండ్లు కూల్చండి : కేటీఆర్



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

మూసీ బాధితులు ఐక్యంగా ఉండి పోరాడితే ప్రభుత్వాలు ప్రజాశక్తి ముందు తలవంచక తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఢిల్లీలో రైతులు ఏడాది పాటు పోరాడితే ప్రధాని మోడీనే దిగి వచ్చి నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నారని, మూసీ బాధితులు కూడా అదేస్థాయిలో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మూసీ బాధితులకు అండగా బీఆర్ఎస్ ఉంటుందన్నారు. బుల్డోజర్లకు అడ్డుగా నిలబడుతామని హామీ ఇచ్చారు. అవసరమైతే బాధితుల తరపున సుప్రీంకోర్టుకైనా వెళ్తామని స్పష్టం చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని అత్తాపూర్‌లో మూసీ బాధితులను ఆయన పరామర్శించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఇల్లు, అతని సోదరుడు తిరుపతిరెడ్డి ఇల్లు పూర్తిగా బఫర్ జోన్‌లో ఉన్నాయని వాటిని మొదట కూల్చాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నమామి గంగే 2400 కిలోమీటరు ప్రాజెక్టుకు రూ.40 వేల కోట్లు ఖర్చు చేస్తే.. అదే రేవంత్ రెడ్డి 55 కిలోమీటర్ల ప్రాజెక్టుకు రూ.లక్షన్నర కోట్లు ఏ విధంగా అవుతుందని ప్రశ్నించారు. మూసీ వరదల పేరుతో సామాన్యుల ఇండ్లు కూల్చి అక్కడ మాల్స్ ఎలా కడతారని అన్నారు. బాధితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పడం దారుణమన్నారు.

## పది నెలల్లోనే.. 11000 టీచర్ల భర్తీ

- త్వరలోనే గ్రూప్ 1 ఫలితాలను విడుదల చేస్తాం : సిఎం రేవంత్‌రెడ్డి
- 100 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించుకుంటాం
- అక్టోబర్ 1 నుండి 5 వరకు డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్




**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

పది నెలల్లోనే 11, 062 టీచర్ల భర్తీకి తాము కృషి చేశామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇది తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని ఆయన తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే 30 వేల ఉద్యోగ పత్రాలు అందజేశామని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందని సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. తీవ్రమైన నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం గ్రూప్ 1,2,3 పోస్టులను అంగడి సరుకుల్లా మార్చిందని ఆయన విమర్శించారు. టీచర్ ఉద్యోగం కేవలం ఒక ఉ ద్యోగం కాదని, అది భావోద్వేగమన్నారు. మొదటి ఏడాదిలోనే 65 వేల ఉ ద్యోగాల భర్తీకి చర్యలు తీ సుకున్నామని ఈ సందర్భంగా సిఎం రేవంత్ గుర్తుచేశారు. సచివాలయంలో సోమవారం సిఎం రేవంత్ రెడ్డి డిఎస్సీ ఫలితాలను విడుదల చేశారు. మొదటగా జనరల్ ర్యాంక్ జాబితాను ఆయన వి డుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్చి 1వ తేదిన 11,062 పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

### త్వరలోనే గ్రూప్ 1 ఫలితాలను విడుదల చేస్తాం

టెట్ తర్వాతనే డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. త్వరలోనే గ్రూప్ 1 నిర్వహించి ఫలితాలను విడుదల చేస్తామని ఆయన ప్రకటించారు. విద్యాశాఖ అధికారులు తక్కువ సమయంలో ఉద్యోగాల భర్తీకి కృషి చేశారని వారికి సిఎం అభినందనలు తెలిపారు.

## నిజామాబాద్‌లో త్వరలో 8 లేన్‌ల అథ్లెటిక్స్ ట్రాక్



5లో..

- మీ పోరాట ఫలితంగా ఇండోర్ స్టేడియం నిర్మించుకుందాం
- అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వారున్న ఘనత నిజామాబాద్‌కే దక్కింది
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 01-10-2024



## రాముని చెరువు సుందరీకరణ పనులు ప్రారంభించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



వర్షాలు తగ్గుముఖం పట్టినందున 3.5 కోట్ల రూపాయలతో చేపట్టిన రాముని చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య కోరారు. ఈమేరకు అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణ మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాముని చెరువు అభివృద్ధి పనుల టెండర్ పొంది, గత కొన్ని నెలల నుండి అర్ధాంతరంగా పనులు ఆపేసిన కాంట్రాక్టర్ కు పనులు తిరిగి ప్రారంభించేలా ఆదేశాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా హైటెక్ సిటీ వైపు ఉన్న వాకింగ్ ట్రాక్, కొత్త బతుకమ్మ ఘాట్ నుండి జాఫర్ నగర్ పోయే వాకింగ్ ట్రాక్ లో విద్యుత్ దీపాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. రాముని చెరువు సుందరీకరణ, అభివృద్ధి పనులు వెంటనే చేపట్టని పక్షంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దశలవారీగా, శాంతియుతంగా ఆందోళనలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## బోధన్ ఇందూర్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు







టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణం రకాసిపేటలోని ఇందూర్ ప్రైమరీ పాఠశాలలో సోమవారం అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. పువ్వులతో విద్యార్థులు బతుకమ్మలను సుందరంగా తీర్చిదిద్దారు. బతుకమ్మ సంబరాలలో పాల్గొని బతుకమ్మలను సుందరంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు లైన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ వారి ఆధ్వర్యంలో లైన్స్ సర్టిఫికెట్లతో పాటు బహుమతులను అందజేశారు. పాఠశాల విద్యార్థులు కరాటే ఛాంపియన్షిప్ లో పాల్గొని ఛాంపియన్షిప్ గెలుచుకున్న వారికీ సర్టిఫికెట్లను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లయన్స్ తాజా మాజీ గవర్నర్ లయన్ వేమూరి లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఏటా హిందూ సాంప్రదయాలతో జరుగుతున్న ప్రతి పండగలను కంటికి అద్దుకునేలా పాఠశాల ఆవరణలో పిల్లలతో సంబరాలు నిర్వహించడం ఇందూర్ పాఠశాల యొక్క ప్రత్యేకత అని వారు కొనియాడారు. పాఠశాల కరస్పాండెంట్ లయన్ కొడాలి కిషోర్ మాట్లాడుతూ.. పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ పిల్లలను ప్రోత్సహిస్తామని అదేవిధంగా ప్రతి పండగ యొక్క విశిష్టతను పిల్లలకు పిల్లల తల్లిదండ్రులకు తెలియజేస్తూ వాటి ప్రాముఖ్యతను తెలియజేయడం జరుగుతుందన్నారు. పిల్లలు పెద్దయ్యాక పండగ గురించి పూర్తి అవగాహన సంపాదించుకునే వారు అవుతారని అందుకే ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుధారాణి, ఉపాధ్యాయలతో పాటు లయన్స్ రీజియన్ చైర్మన్ పల్లెంపాటి శ్రీధర్, మాజీ రీజియన్ చైర్మన్లు లయన్ వై. శ్రీనివాస్, శ్యాంసుందర్ పహాడె, మాజీ జోన్ చైర్మన్ లయన్ శివకుమార్, లైన్స్ క్లబ్ భవాని ఆదర్శ అధ్యక్షులు పావులూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్‌ను కలిసిన దళిత ఐక్యవేదిక సభ్యులు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ సబ్ కలెక్టర్ ను కలిసిన దళిత ఐక్య వేదిక సభ్యులు.సోమవారం బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహాతో ను దళిత ఐక్యవేదిక సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మందుగుల విద్యాసాగర్, గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్, బిఆరెస్ ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం, ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ కమిటి మెంబర్ రామకృష్ణ, మాల మహానాడు అధ్యక్షులు రేకం దాస్, బాలరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఉప్పాల రామకృష్ణ, నాగరావు, మహేందర్, నాంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలి



బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

నేర ప్రవృత్తి కలిగిన వారు సమాజంలో సత్ప్రవర్తనతో మెలుగుతూ, నేర కార్యకలాపాలకు దూరంగా ఉండాలని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ ల సూచనల మేరకు సోమవారం పట్టణంలోని సిఐ కార్యాలయంలో ఆయన మందమర్రి పోలీస్ సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేరాలకు దూరంగా ఉంటూ, సత్ప్రవర్తనతో ఉన్నవారిపై రౌడీ షీట్ తొలగిస్తామని ఆయన స్పష్టం చేశారు. రౌడీ షీటర్లు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారాలని హితవు పలికారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో సత్ప్రవర్తన కలిగి, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తులు తొందరపాటులో నేరాలకు పాల్పడటం మూలంగా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రౌడీషీటర్లు తమ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని మంచిగా మారాలని, లేని పక్షంలో రౌడీషీటర్ అనే పదం తమ బిడ్డల భవిష్యత్‌ను నాశనం చేస్తుందని తెలిపారు. డాక్టర్ పిల్లలు డాక్టర్లుగా, పోలీస్ అధికారుల పిల్లలు పోలీస్ అధికారులుగా అవుతున్నారని, రౌడీ షీటర్ల పిల్లలు తమ తల్లిదండ్రులను అనుసరిస్తే నేరస్తులుగా మారుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రౌడి షీటర్లు తమ నేరప్రవృత్తిని మార్చుకోవడానికి అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. రౌడీ షీట్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని, అదే సందర్భంలో వారు చేసే మంచి పనులు సైతం షీట్ లో నమోదు చేసి, వారు మారేందుకు అవకాశం ఇస్తామని, పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగిస్తామన్నారు. రౌడీ షీటర్లు గతాన్ని మరిచిపోయి మారిన మనస్సుతో జీవితంలో ముందడుగు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మిని గురుకుల పాఠశాలను తనికి చేసిన ఎంఎల్ఎ



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మిని గురుకుల పాఠశాలను, ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్లే పైడి రాకెష్ రెడ్డి సోమవారం ఆకస్మితంగా తనికి చేశారు.మాక్లూర్ మండల దుర్గనగర్ (ఏలియానాయక్ తాండ)లో గల, మినిగురుకుల పాఠశాలలోని తరగతి గదులను కలియతిరిగి వంటశాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి క్రమశిక్షణపట్ల సంతోషం వ్యక్తపరిచారు.ఈ సందర్భముగా నేను సందర్శించిన గురుకుల పాఠశాలలో, ఈ మిని గురుకుల పాఠశాల బాగుందని, అక్కడి ఉపాధ్యాయులను అభినందించారు.పాఠశాలకు సంబందించి అవసరమైన సామాగ్రిని, విద్యార్థులకు కావలసిన ఆటవస్తువులను, ఇచ్చే బాధ్యతనాదనిఅన్నారు.అనంతరం మాక్లూర్ కాస్తూర్బగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి,విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. విద్యార్థినిలకు సమాజం పట్ల అవగాహన కల్పించాలని, వారిని స్వంత పిల్లలలాగ చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.అలాంటప్పుడే విద్యార్థులు న్యాయం చేసినవారవుతారని అన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 62 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, అంకిత్ తో పాటు డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తి అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లాలోని తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తిని అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించినట్లు తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, తాండూరు సిఐ కుమారస్వామి ల ఆదేశాలతో సోమవారం తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కిష్టంపేట గ్రామానికి చెందిన కామెర దుర్గయ్య తన ఇంట్లో గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు లభించిన సమాచారంతో అతని ఇంటిని తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో దుర్గయ్య ఇంటి వెనక పెరట్లో ఎనిమిది గంజాయి మొక్కలు లభ్యమయ్యాయని, వెంటనే ఆ మొక్కలను స్వాధీనం చేసుకుని, దుర్గయ్య పై నమోదు చేయడం జరిగిందన్నారు. తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా గంజాయి పెంచుతున్నట్లు, అమ్ముతున్నట్లు సమాచారం లభిస్తే వెంటనే 8712656575 నెంబర్ ఫోన్ చేసి, పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా కోరారు. అదేవిధంగా గంజాయి సేవించే వారిపై, పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటావని తెలిపారు.

## ఐఎన్టియుసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జనక్ ప్రసాద్‌కు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

రాష్ట్ర ప్రభుత్వంచే సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా బోనస్ ప్రకటించేల కృషిచేసిన ఐఎన్టియుసి నేత, రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ ను ఐఎన్టీయూసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఐఎన్టీయూసీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం జనక్ ప్రసాద్ ను మర్యాదపూర్వంగా కలిసి, ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను అందజేసి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని అసంఘటిత, సంఘటిత రంగాల కార్మికులకు న్యాయం జరిగేలా, వారికి కనీస వేతనాలు అమలు అయ్యేలా రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ నేత జనక్ ప్రసాద్ కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఐఎన్టీయూసీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, నాయకులు పుల్లూరి లక్ష్మణ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు కృషి చేయాలి



రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడికి రేణిగుంట్ల ప్రవీణ్ కు వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు కృషి చేయాలని న్యాయవాది, తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రాజలింగు మోతే, జిల్లా సభ్యుడు మాదుగుల కుమార్ లు కోరారు. ఈ మేరకు జిల్లాలో బెల్లంపల్లి పట్టణంలోని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్ కు ఆయన నివాసంలో సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, నేడు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై అనేక దాడులు, హత్యలు, అత్యాచారాలు, కుల దూషణలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అఘాయిత్యాల సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్సీ అట్రాసిటీ నిరోధక చట్టం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, సమాజంలో మార్పు తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అట్రాసిటీ నిరోధక చట్టం నిర్వీర్యం కాకుండా చూడాలని, గ్రామస్థాయిలో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చట్టం సక్రమంగా అమలు అయ్యేలా చర్యలు చేపడితేనే బలహీన వర్గాల ప్రజలైన ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

## లోపభూయిష్టమైన నిబంధనలు సరైనవి కావు



హెచ్ఎంఎస్ నాయకులు పార్వతి రాజిరెడ్డి, జే శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణిలో పనిచేస్తున్న అత్యవసర సిబ్బందికి లోపభూయిష్టమైన నిబంధనలు ఉండటం సరైనది కాదని, దానిని హెచ్ఎంఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సింగరేణి మైనర్స్, ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్ లు తెలిపారు. సోమవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణిలో అత్యవసర సిబ్బందికి ఎన్-1, అలాగే పిహెచ్డి లో 50 శాతం అంటూ ఎన్-2అని పెట్టిన నిబంధనలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అత్యవసర పారామెడికల్ సిబ్బంది కార్మికులు ప్రాణాలను కాపాడే వృత్తిలో ఉన్నందున వారికి నిబంధనలు ఎత్తివేయాలని, అదేవిధంగా టెక్నీషియన్లకు, మైనింగ్, ఆపరేటర్లకు తదితర అత్యవసర సిబ్బందికి ఇటువంటి ఇబ్బందులు ఉండటం సరైనది కాదన్నారు. సింగరేణి యాజమాన్యం వెంటనే వీటి పై చర్య తీసుకుని, ఈ నిబంధనలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ నాయకుడు వెల్ది సుదర్శన్, నాయకులు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, చొప్పరి రామస్వామి, థామస్ లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (01-10-2024)MMM_times of varha main (13-2).qxd 10/1/2024 6:07 AM Page 3



# అక్రమ మద్యం, గంజాయి కల్తీ కల్లుపై ఉక్కుపాదం









## మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

## మోర్తాడ్, భీంగల్, ఆర్మూర్ ఎక్సైజ్ స్టేషన్ల నూతన భవనాలకు ప్రారంభోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా మోర్తాడ్, భీమ్గల్, ఆర్మూర్ లలో నూతనంగా నిర్మించిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ భవనాలను జిల్లా ఇంచార్జి మంత్రి అయిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీతో కలిసి లాంఛనంగా ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎక్సైజ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మంత్రి జూపల్లికి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఇందులో భాగంగా ఆయా ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో గడిచిన ఐదేళ్ల వ్యవధిలో ఎన్ని కేసులు నమోదయ్యాయి, ఎంతమందికి శిక్షలు ఖరారయ్యాయి, స్థానికంగా గంజాయి సాగు జరుగుతోందా, మాదకద్రవ్యాల రవాణా తదితర అంశాల గురించి ఎక్సైజ్ అధికారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ వ్యాప్తంగా ప్రతి పల్లెలో గంజాయి, ఆల్ప్రాజోలం, గుడుంబా వంటి మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల ఆనవాళ్లు లేకుండా ఉక్కుపాదం మోపాలని మంత్రి ఆదేశించారు. గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ మద్యం, గంజాయి రవాణా, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన, వాటి తనిఖీ కోసం హైదరాబాద్ నుంచి ప్రత్యేక బృందాలను పంపిస్తామని మంత్రి వెల్లడించారు. ప్రత్యేక బృందాల తనిఖీల్లో ఎక్కడైన గంజాయి, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు పట్టుబడితే, సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. అక్రమ మద్యం, గంజాయి నియంత్రణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా గత ప్రభుత్వ హయాంలో ప్రజలు మద్యానికి బానిసై వేలాది కుటుంబాలు ఆగమైనాయని మంత్రి జూపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. అనధికార మద్యం షాపులను ప్రోత్సహించారని, వేలాదిగా బెల్టు షాపులు వెలిశాయని ఆక్షేపించారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తమ ప్రభుత్వం అక్రమ మద్యం, గంజాయి, కల్తీ కల్లు నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. బాల్కొండ నియోజకవర్గంలో పకడ్బందీగా అక్రమ మద్యం, గంజాయి రవాణాను అరికట్టారని ఎక్సైజ్ అధికారుల పనితీరును మంత్రి అభినందించారు. మంత్రి వెంట నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, ముత్యాల సునీల్ రెడ్డి, వినయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# టిఎస్‌సివి సేవలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తాం

## టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షులు నర్రి స్వామి కురుమ

టైమ్స్ ఆఫ్ వార్త-సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



మునుగోడు నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శి అనిమల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో సంస్థన్ నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా నర్రి స్వామి మాట్లాడుతూ తెలంగాణ సామాజిక చైతన్య వేదికను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా మునుగోడు నియోజకవర్గం పర్యటనలో భాగంగా స్థానిక నారాయణపురం గ్రామం నివాసి రసమల్ల శ్రీనివాసు నీ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా నియమిస్తున్నట్లు ప్రకటిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది అదేవిధంగా సంస్థకు విశేషమైన కృషి చేయాలని రాష్ట్రవ్యాప్తంగా టి ఎస్ సి వి విస్తరించడం కోసం కృషి చేయాలన్నారు బాధ్యతలు స్వీకరించిన రసమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నర్రి స్వామి కి సంస్థాన్ నారాయణపురం లో జరిగిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ఘన స్వాగతం పలుకుతు శాలువాతో సన్మానించడం చేశారు. ఈ సందర్భంగా నాకు టీఎస్ ఏవి రాష్ట్ర ఉపాధ్యక్షుని బాధ్యతలని అప్పగించినందుకు హృదయపూర్వక ధన్యవాదాములు నా శక్తి వంచన లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు ముషం చంద్రశేఖర్, రామ ప్రతిజ్ఞ చారి, నరసింహ , దువ్వ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా క్వార్టర్ల కౌన్సెలింగ్



టైమ్స్ ఆఫ్ వార్త- మందమర్రి

ఏరియాలోని ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు సింగరేణి ఎన్సీడబ్ల్యుఏ ఉద్యోగులకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించినట్లు సింగరేణి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ తెలిపారు. సోమవారం ఏరియాలోని సిఈఆర్ క్లబ్లో క్వార్టర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలకు 90 క్వార్టర్ లను ప్రకటించగా, వీటికి 91 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి,సీనియార్టీ ప్రకారం 26 మంది ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం రవీందర్, ఐఈడి డిజిఎం రాజన్న, డివైపిఎం మైత్రేయ బంధు, ఏరియా పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు, సిబ్బంది, ఎస్ అండ్ పిసి సిబ్బంది పాల్గొన్నారు.

# అవగాహన లేకనే లాభాల వాటాపై దుష్ప్రచారం

## ఓటమిని తట్టుకోలేకనే ఏఐటియుసి పై విమర్శలు

## ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్ని నెరవేరుస్తాం

## ఎస్సీడబ్ల్యూసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య


టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి 2023-24లో వచ్చిన లాభాలవాటపై కొన్ని కార్మిక సంఘాల నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతూ, దుష్ప్రచారం చేస్తున్నారని, 2009 నుండి 2024 వరకు వచ్చిన లాభాల వాటాపై ఏఐటీయూసీకి స్పష్టత ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. సింగరేణి ఏరియాలోని కేకే 5 గని పై సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో గని ఇంచార్జ్ కంది శ్రీనివాస్ అధ్యక్షత నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ, ముఖ్యంగా లాభాల వాటా విషయంలో టిబిజికేఎస్ నాయకులు, వారి యూనియన్ సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ఓటమిని తట్టుకోలేక, ఎన్నికలు గెలిచినా ఏఐటీయూసీ పై కావాలనే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో వారు గుర్తింపు సంఘంగా ఉన్న పది సంవత్సరాల కాలంలో ఏనాడు కార్మిక సమస్యల కోసం పోరాటం చేయకుండా, సింగరేణికి ఆర్థికంగా నష్టం చేసి, నేడు ముసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. కార్మికుల కోసం నిరంతరం శ్రమించే ఏఐటియుసి పై విమర్శలు చేస్తే, కార్మిక క్షేత్రంలో శిక్ష తప్పదని తెలిపారు. అదేవిధంగా ఆదివారం పిఎల్ఆర్ బోనస్ పై నాలుగు జాతీయ కార్మిక సంఘాలతో ఢిల్లీలో జరిగిన చర్చల్లో పిఎల్ఆర్ బోనస్ 93,750 రూపాయలు చెల్లించుటకు ఒప్పందం కుదిరిందని, ఇది గత సంవత్సరం పిఎల్ఆర్ బోనస్ కంటే 8750 రూపాయలు అధికమని తెలిపారు. త్వరలో నిర్వహించు సమావేశాలలో పెర్క్స్ పై ఐటి మినహాయింపు గురించి చర్చిస్తామని, అదేవిధంగా ఇచ్చిన హామీలు నెరవేస్తామని తెలిపారు.



గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలన్నీ ఒక్కొక్కటిగా నెరవేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గని కి చెందిన యువ ఉద్యోగులు 30 మంది సీతారామయ్య సమక్షంలో యూనియన్లు చేరగా, వారికి ఆయన యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శులు బానోతు నాగేశ్వర్ నాయక్, పి బానయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు విక్రమ్ సింగ్, వరప్రసాద్, కుమారస్వామి, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, మర్రి కుమార్, కే శ్రీనివాస్ యాదవ్, నాయకులు మేకల సంతు, ప్రేమ్ లాల్, ఎస్ కొండయ్య, పారిపెల్లి రాజేశం, రాజేశ్వర్ రావు, భూక్యా రాజేందర్, చందు, కాసం సమ్మయ్య, ఉదరి శ్రీకాంత్, భూక్యా తిరుపతి, భగవాన్ రెడ్డి, ఓ శ్రీకాంత్, నక్క స్వర్ణలత, యు అనూష, కుంట స్రవంతి లు పాల్గొన్నారు.

# వాల్ ఆపరేటర్లకు నూతన పనిముట్లు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి ఏరియా సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న వాల్ ఆపరేటర్లకు సోమవారం సివిల్ డివైఎస్ఈ శ్రీధర్, సీనియర్ సూపర్వైజర్ ప్రదీప్ కుమార్, సూపర్వైజర్ రాకేష్ లు నూతన పనిముట్లు (రెంచి పానాలు) అందజేశారు. ఈ సందర్భంగా సివిల్ డివైఎస్ఈ శ్రీధర్ మాట్లాడుతూ, వాల్ ఆపరేటర్లు వారికిచ్చిన రెంచ్ పానాలను జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. అనంతరం ఏఐటియుసి సివిల్ విభాగం పిట్ కార్యదర్శి కలువల శ్రీనివాస్ మాట్లాడుతూ, వాల్ ఆపరేటర్లకు రెంచి పానాల కొరత ఉందని గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ చేసిన విజ్ఞప్తి మేరకు అధికారులు స్పందించి, పానాలు అందజేయడం సంతోషకరమని, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ అధికారులు, ఏఐటియుసి నాయకులు చెట్టి రాజేందర్, నోముల శ్రీకాంత్, సివిల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ప్రజా పోరాటాల సారధి సిపిఎం పార్టీ జిల్లా 3వ మహాసభలు అక్టోబర్ 29, 30న పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి కోరారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాసభలు జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారం అందించాలని కోరారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలుగా సిపిఎం పార్టీ చేసిన పోరాటాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చేసిన పోరాటాలపై చర్చించి, భవిష్యత్ కార్యక్రమాలు రూపొందించుకోవడం జరుగుతుం దన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో, జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసి, బీద ప్రజల పక్షాన సిపిఎం నిలిచిందని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన పోరాటాల్లో గత ప్రభు త్వం సిపిఎం నాయకత్వం 150 మందిపై నాయకులు, కార్యకర్తలపై పలు అక్రమ కేసులు పెట్ట డం జరిగిందని తెలిపారు. రాబోయే కాలంలో ప్రజల తరపున సిపిఎం చేసే పోరాట కార్యక్రమం రూపొందించేందుకు నిర్వహించు మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు హాజరై, విజయవంతం చే యడంతో పాటు మహాసభల విజయవంతానికి ఆర్థిక, సహాయ సహకారాలు అందించి, సిపిఎం చేసే పోరాటాలకు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, మారపాక తిరుపతి, దూలం అంజలి, సిహెచ్ కుమార్ లు పాల్గొన్నారు.


# మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగలి సునీత రావు పిలుపుమేరకు చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ల ఆదేశాల మేరకు పట్టణంలో సోమవారం మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని మాట్లాడుతూ, ఈ సభ్యత్వం ఐదు సంవత్సరాల వరకు పని చేస్తుందని తెలిపారు. ప్రతి మహిళ 100 రూపాయల రుసుము చెల్లించి, మహిళ కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోవాల్సిందిగా కోరారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, దీనికి నిదర్శనమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకులు సోత్కు సుదర్శన్, మండ భాస్కర్, కదారి జీవన్ కుమార్, బూడిద శంకర్, మంకు రమేష్, బుర్ర ఆంజనేయులు గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పోచంపల్లి లక్ష్మీ, కళ, రమ, కవిత, ప్రసన్న నాయకులు తూముల శ్రీనివాస్, రవీందర్, సుధాకర్ లు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగులు శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

సింగరేణి సంస్థల్లో సుమారు 30,35 సంవత్సరాలు సుదీర్ఘంగా విధులు నిర్వహించి, పదవి విర మణ పొందుతున్న ఉద్యోగులు తమ శేష జీవితాన్ని సుఖంగా, సంతోషంగా, ఆనందంగా గడపా లని ఏరియాలోని కాసీపేట 2 గని మేనేజర్ జి లక్ష్మీనారాయణ, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, ఉపాధ్యక్షుడు బియ్యాల వెంకటస్వామి లు ఆకాంక్షించారు. సోమవారం కాసిపేట 2 గని పై పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగి తీర్థాల చంద్రయ్య దంపతులను సింగరేణి, ఏఐటీయూసీ, వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్మికుల దంపతులను శాలువతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను, ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, ఉపాధ్యక్షుడు బియ్యాల వెంకటస్వామి లు మాట్లాడుతూ, చంద్రయ్య సింగరేణి కి, ఏఐటియుసి యూనియన్ కి 37 సంవత్సరాలుగా ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, పిట్ కమిటీ ఉపాధ్యక్షుడు కొండపల్లి నరసయ్య, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి బొద్దుల వెంకటేష్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సుభాష్ చంద్రబోస్, పిట్ కమిటీ సభ్యులు కేతన్, రాజా కొమురయ్య, లింగమూర్తి, అరుణ్ కుమార్, రవి, దేవులపల్లి శ్రీనివాస్, రత్నం రాయలింగు, అంజాద్ ఖాన్, కిషన్, బిలావత్ తిరుపతి, వేణుగోపాల్, సదానందం, సాగర్, నర్సిరెడ్డి, శివకుమార్, గట్టు అశోక్, గణేష్ లు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 01-10-2024


# కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా బిఆర్ఎస్ పార్టీ



**బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

బిఆర్ఎస్ పార్టీకి వెన్నుముక గా నిలుస్తున్న పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ నేత డాక్టర్ రాజా రమేష్ తెలిపారు. జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ 9వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుర్మ కుమార్ ప్రమాదవశాత్తు మృతి చెందగా, సోమవారం పట్టణంలో కుమార్ కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రమాద బీమా రెండు లక్షల రూపాయల చెక్కును కార్యకర్త కుటుంబానికి అందజేయడం జరిగిందని, కార్యకర్త కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ 9వ వార్డ్ కౌన్సిలర్, బిఆర్ఎస్ నేత పారిపెల్లి తిరుపతి, పార్టీ నాయకులు బడికెల సంపత్ వంశీకృష్ణరావు, రవి, తిరుపతి లు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిటీ హాలు సాంక్షన్ చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ సెప్టెంబర్ 30

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ ఆలు సాంక్షన్ చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం పోలేపల్లి వీరస్వామి ఆధ్వర్యంలో అందజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి వీరస్వామి వింజమూరు రమేష్ వింజమూరు జంగయ్య స్వామి రాము సుదర్శన్ వీర్లపల్లి మల్లేష్. వీర్ల పెల్లి మధు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణపురం చేనేత సహకార సంఘం సాధారణ మహాసభ



టైమ్స్ ఆఫ్ వార్త-సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం చేనేత సహకారం నందు 49వ,వార్షిక 54వ, సాధారణ మహాసభ పర్సనల్ బొల్ల విట్టలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణపురం గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్,రుక్మేందర్,పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు సూరపల్లి జెన్నయ్య,సంఘం మాజీ అధ్యక్షులు చిలుకూరి అంజయ్య,దేవస్థానం అధ్యక్షులు సూరపల్లి కుచేల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో చేనేత కార్మికులకు సంబంధించిన వివిధ పథకాల గురించి చర్చించారు. ప్రభుత్వం నుండి రావలసినటువంటి పథకాల గురించి,కార్మికుల సంక్షేమం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు సంగిశెట్టి లక్ష్మీనారాయణ,వంగరి రఘు,సురపల్లి శివాజీ,ఏలె నరసింహ,మేనేజర్ విడం వెంకటేశం,ప్రొడక్షన్ ఇంచార్జ్ గుర్రం సత్యనారాయణ,కార్మికులు తదితరులు,పాల్గొన్నారు.

# నూతన మండల విద్యాధికారికి ఆత్మీయ సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త-సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ వద్ద నూతనంగా మండల విద్యాధికారిగా నియమించబడిన గోలి శ్రీనివాసులు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అభినందనలు తెలుపుతూ ఆత్మీయ సన్మానం చేయడం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బోయ రాములు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుట్టపాక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్. హనుమంతు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జనగాం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కత్తులు ఉదయ , మండల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గంటెపాక యాదగిరి, ఎన్. చిన్న ఎల్లయ్య ,ఎం. రాజేశ్వరి , కె.విజయరాణి, డీ.ఉమామహేశ్వరి, బి. కిష్టయ్య , సిహెచ్. సునీత, ఎం.గణేష్ బి.మంజుల దశరథ తదితరులు పాల్గొన్నారు.

# పిట్టలా రాలిపోతున్న గురుకుల,సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు

**పేరుకే సంక్షేమం అంతా సంక్షోభమే**

**"బుక్కెడు బువ్వకోసం"అమ్మ ఒడిని విడిచి**

**ఆస్పత్రుల పాలు అవుతున్న విద్యార్థులు**

**కొన్ని హాస్టలల్లో విద్యార్థుల మరణ మృదంగాలు...చావు డప్పుల మోతలు**

**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వారానికో జిల్లాలో విషాదచాయా సంఘటనలు**

**సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు చనిపోతున్నా కనీసం స్పందించని రాష్ట్ర ప్రభుత్వం**

**గురుకుల,కేజీబీవీ,సంక్షేమ హాస్టలల్లో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి...**

**సీ.ఎం జెర గురుకుల,సంక్షేమ హాస్టళ్ల వైపు ఒకసారి దృష్టిపెట్టండి**

**(ఏ.ఐ.ఎస్.బీ) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకునేగురుకులాలు,సంక్షేమ హాస్టళ్ళు,కేజీవీబీ హాస్టళ్ల నిర్వహణ చాలాఅద్వానంగాతయరయ్యాని,విద్యార్థులకూ కనీస రక్షణ కరువైందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్రవీందర్గౌడ్అన్నారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూసంక్షేమహాస్టలల్లో విద్యార్థులకూ జ్వరాలు వచ్చిన వారి ఆరోగ్యాలు బాగాలేకున్నా కనీసం పట్టించుకునేవారేదిక్కులే రాని,వారుతినేఅన్నం లోపురుగులు,బొద్దింకలు,బల్లులు,కప్పలు రోజుకో హాస్టళ్ళల్లో వస్తున్నా సంఘటనలు చూస్తూనేఉన్నామానిఆయనఅన్నారు. సరిపడా గదులు,నీరు, బాత్రూంలు లేకపోవడం,ఉన్న వాటిని ప్రతి రోజు శుభ్రం చేయకపోవడం వలన విద్యార్థులు చాలాఅవస్థలకు గురవుతున్నారని,మరియుడెంగ్యూ,మలేరియా,టైపాడ్ జ్వరాలు వస్తే కనీసం ట్యాబ్లెట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితులు ఈ తెలంగాణ రాష్ట్రంలో చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఫూడ్ పాయిజాన్ అయ్యి హాస్పిటలల్లోకి విద్యార్థులు చేరితే మళ్ళీ తిరిగి హాస్టళ్ళల్లోకి వస్తారా రారా అనే భయందోళనలలో విద్యార్థుల తల్లి,తండ్రులు ఉన్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హాస్టలల్లో ఉండే విద్యార్థులు పిట్టలా రాలిపోతున్నారని,మరణ మృదంగాలుగా,చావు డప్పుల మొతలుగాఅయితునా యని,బుక్కెడు బువ్వకోసం అమ్మ ఓడిని విడిచి హాస్టలల్లో ఉండి ఆస్పత్రుల పాలుఅవుతున్నకనీసంస్పందించని రాష్ట్ర ప్రభుత్వం అని ఆయన అన్నారు. గత నేలలో గురుకుల హాస్టళ్ళల్లో ఐదుగురు విద్యార్థులు చనిపోయిన రాష్ట్ర ప్రభుత్వం కనీసం పట్టించుకునేపరిస్థితులల్లో లేదు...అంటే "పేద మధ్యతరగతి విద్యార్థుల ప్రాణాలు అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వనికి కొద్దిగాఅయినా పట్టింపులేదూ అనే విషయాన్ని మనం గమనిస్తూనే ఉన్నాము ఇట్టి సమస్యలనూ రాష్ట్రప్రభుత్వం వెంటనే పరిష్కారించి చనిపోయిన విద్యార్థుల తల్లీ,తండ్రుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేశారు.

# బాన్సువాడ సబ్ కలెక్టర్ పి నీ శెట్టి కిరణ్మయికి జన్మదిన శుభాకాంక్షలు




**సామాజిక కార్యకర్త గంగారం, బృందం ప్రతినిధులు**

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సామాజిక కార్యకర్త గంగారాం. సోమవారం బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పినిశెట్టి జన్మదిన సందర్భంగానోట్స్ బుక్స్ పిన్నులు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు సంస్థ సభ్యులతో కలసి తెలిపిన సామాజిక ఆశయ సాధన సేవా సంగం వ్యవస్థాపక అధ్యక్షులు సందుల గంగారాం. ఈ కార్యక్రమం లో సంస్థ ప్రధాన కార్యదర్శి బేగరి డాక్టర్ సాయిలు, సంస్థ వ్యవస్థాపక కార్యవర్గ సభ్యులు మన్నె చిన్న సాయిలు, తదితరులు కల్సిన వారిలో ఉన్నారు.

# బాన్సువాడలో టిఎన్జిఓఎస్ సభ్యత్వ నమోదు ప్రారంభం




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని టీఎన్జీవోఎస్ తాలూకా స్థాయి భవనంలో సోమవారం టీఎన్జీవోఎస్ సభ్యత్వ నమోదు ను కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ టీఎన్జీవోఎస్ ప్రతినిధులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నసుర్ల బాద్ మండలం విద్యాధికారిని సన్మానించిన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మా ఊరం శ్రీకాంత్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం నసుర్ల బాద్ మండలం నూతన మండల విద్యాధికారిగా ఎంపికైనటువంటి చందర్ సార్ కి తెలంగాణస్టూడెంట్పరిషత్ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ సోమవారం శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాల జ్ఞాపికతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో విద్యార్థులకు, విద్యార్థినిలకు ప్రభుత్వ పాఠశాలలో గాని ప్రైవేటు పాఠశాలలో గాని ఎటువంటి ఇబ్బందులు లేకుండా మండల విద్యాశాఖ అధికారిగా, విద్యార్థి సంఘం జిల్లా నాయకునిగా మీరు మాకు మేము మీకు సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉందామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్ మైని కలిసి జన్మదిన శుభాకాంక్షలు



**ఏనుగు రవీందర్ రెడ్డి సైన్యం ప్రతినిధులు**

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మై జన్మదిన సందర్భంగా బోర్లం గ్రామ ఏనుగు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గం ఇన్చార్జ్ ,ఎక్స్ ఎమ్మెల్యే సైన్యం ప్రతినిధులు సోమవారం బోర్లం గ్రామ పెద్దలతో కలిసి సబ్ కలెక్టర్ కు పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, నోట్ బుక్స్, పెన్నులు బహుకరించి శాలువాతో సత్కరించి భవిష్యత్తులో అత్యున్నత స్థానంలో ఉండాలని కోరుకున్నారు. బోర్లం గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరడం జరిగింది. ఆమె స్పందిస్తూ మీ గ్రామా అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీఇవ్వడంజరిగిందని వారుపేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బోర్లం గ్రామ ఎక్స్ ఎంపిటిసి మన్నె విట్టల్, పెద్ద పట్లోళ్ల దేవేందర్ రెడ్డి(ఉద్యమ ఫోరం డివిజన్ చీఫ్ అడ్వైజర్ బాన్సువాడ) ఎర్రోళ్ల సాయిలు ఎక్స్ వార్డ్ మెంబర్, కమ్మరి నర్సింలు,నింగమల్లి గంగారాం, జామా మస్జిద్ సదర్ హర్షద్ ఖాన్,ఎక్స్ సదర్స్ షేక్ మహబూబ్ సయ్యద్ అహ్మద్, దుర్గమ్మ కాలనీ వాసులు మంద కాశీరాం, ఎర్రోళ్ల అంబయ్య, గుజ్జరి అశోక్ కుమార్, యూత్ సభ్యులు గుజ్జర్ రంజిత్ కుమార్, జామ మజీద్ సెక్రెటరీ సయ్యద్ మంజూర్, గాండ్ల జ్ఞానేశ్వర్, తదితరులు, పాల్గొన్నారు.

# నిజం సాగర్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సింధు శర్మ





టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ డివిజన్ పరిధిలోని నిజాంసాగర్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్ సోమవారం కామారెడ్డి జిల్లా ఎస్పి సింధు శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిథిలావస్థకు చేరుకున్న పోలీస్ స్టేషన్ భవనాన్ని మరమ్మతులు చేయించుకోవాలని స్థానిక ఎస్సై సుధాకర్ ను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ రికార్డులతో పాటు పోలీస్ స్టేషన్ పరిసరాల పరిస్థితులను పరిశీలించారు. నేరాలు నియంత్రించడానికి రాత్రి వేళలో పెట్రోలింగ్ విస్తృతంగా చేయాలని సూచించారు. దొంగతనం అరికట్టాలని, సీసీ కెమెరాలు పెట్టుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్సై కి సూచించారు. నేరాలు అరికట్టడానికి కృషి చేయాలని తెలిపారు. ఆయన వెంట బాన్సువాడ డి.ఎస్.పి సత్యనారాయణ, స్థానిక ఎస్ఐ సుధాకర్, ఉన్నారు.

# బాన్సువాడలో దొంగ హల్ చల్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ పట్టణంలోని చైతన్య కాలనీలో ఆదివారం రాత్రి ఓ దొంగ హల్చల్ చేశాడు. సునీత అనే మహిళ ఇంట్లో చోరబడి చోరీ చేయడానికి యత్నించగా, ఆమె ప్రతిఘటించింది .చేతికి అందిన రాడుతో దొంగ పై మహిళా దాడి చేయడంతో పరారయ్యాడు. ఈ ఘటనలో మహిళకు స్వల్ప గాయాలయ్యాయి.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
01-10-2024
5

## సిర్పూర్ విద్యార్థులు అభినందనీయులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జిల్లాస్థాయి సైన్సు డ్రామా పోటీలో చక్కటి ప్రదర్శన చేసి, ఇటీవల రెండవ బహుమతిని గెలుచుకున్న సిర్పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అభినందనీయులని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణ అన్నారు. సోమవారం విజేతలైన విద్యార్థులకు అభినందన సభను పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.., సిర్పూర్ పాఠశాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, పదవ, తొమ్మిదవ తరగతి విద్యార్థులు శనివారం నాడు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో, యస్సీఈఆర్టీ, జిల్లా విద్యాశాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో సైన్సు డ్రామా పోటీలు జరిగాయన్నారు. ఈ పోటీలో సిర్పూర్ విద్యార్థులు ప్రదర్శించిన "తనదాకా వస్తే" అనే నాటికకు రెండవబహుమతి లభించిందన్నారు. ఆరోగ్యం మరియు పరిశుభ్రత అనే అంశం కింద, డ్రగ్సు వినియోగం వలన కలిగే అనర్థాలను విద్యార్థులు తమ అభినయం, వాచకం, నటనతో రక్తి కట్టించారన్నారు. ఈ నాటికను రచించి, విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చిన పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు, రచయిత డాక్టర్ కాసర్ల నరేశ్ రావు అభినందనీయులని వారన్నారు. ఈ సందర్భంగా నాటిక రచయిత, ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక అధ్యక్షులు డా.కాసర్ల మాట్లాడుతూ విద్యార్థుల నాటిక ప్రదర్శన బాగా వచ్చిందనీ, జిల్లాస్థాయిలో రెండవ బహుమతిని విద్యార్థులు అందుకోవడం సంతోషాన్నిచ్చిందనీ, ఇందుకు అవకాశమిచ్చి సహకరించిన ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణకు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ వేదిక మీద విజేతలైన విద్యార్థులు అక్షయ, రచన, వరలక్ష్మి, తబస్సుమ్, శ్రీజ, నందిని, మేఘన, హిందుశ్రీ లకు పుస్తకాలను, సర్టిఫికెట్ లను అందించి ప్రధానోపాధ్యాయులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, వందన, గాయత్రీనీలే, డాక్టర్ హజారే శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో త్వరలో 8 లేన్‌ల అథ్లెటిక్స్ ట్రాక్

**గత ప్రభుత్వం ఈ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్మే ప్రయత్నాలు చేసింది**

**మీ పోరాట ఫలితంగా ఇండోర్ స్టేడియం నిర్మించుకుందాం**

**అరకొర సౌకర్యాలతోనే అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వారున్న ఘనత నిజామాబాద్‌కే దక్కింది**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

త్వరలో నిజామాబాద్ నడిబొడ్డులో ముఖ్యమంత్రి చేతుల మీదుగా 8 లేన్ ట్రాక్ లతో స్టేడియం ఏర్పాటుతో పాటు, ఇండోర్ స్టేడియంకు శంకుస్థాపన చేసుకోనున్నామని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబీర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, అధికారులతో కలిసి గ్రౌండ్ పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. నిజామాబాద్ పట్టణ నడిబొడ్డులో ఉన్న క్రీడా ప్రాంగణ స్థలాన్ని గత ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు అమ్మివేయాలని చూసిందన్నారు. ఎందరో పోరాటం చేసి, ధర్నాలు చేసి ప్రభుత్వంతో కొట్లాడి స్థలాన్ని అమ్మకుండా ఆపారని ఆయన గుర్తు చేశారు. మీ పోరాట ఫలితంగా ఈరోజు స్టేడియం ఇండోర్ స్టేడియం నిర్మాణం చేసుకుందాం అని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం హకీంపేట్ లో 200 ఎకరాల్లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. తెలంగాణలోని క్రీడాకారులకు ఇది ఒక గుడ్ న్యూస్ మీరు విశ్వ క్రీడల్లో ఛాంపియన్ గా నిలిచే అవకాశం తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని ఇక మీ పిల్లల్ని ఛాంపియన్లుగా చూడొచ్చు అన్నారు. మనదేశంలో స్పోర్ట్స్‌కి అంత ప్రాధాన్యత ఇవ్వరనే అపవాదు ఉందని, స్కూళ్లల్లో పిల్లలకు చదువులు తప్ప ఆటలపై ప్రత్యేక దృష్టి పెట్టేలా వ్యవహరించరని గుర్తు చేశారు. దీంతో ఒలంపిక్స్ వంటి విశ్వవేదిక క్రీడల్లో మన దేశానికి పెద్దగా పతకాలు రావటం లేదని అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ (ఫోర్త్ సిటీ)లో నిర్మించే స్పోర్ట్స్ హబ్‌లో దీన్ని ఏర్పాటు చేయాలని చూస్తున్నది మా ప్రభుత్వం అని చెప్పారు. దాదాపు 12 వివిధ క్రీడల అకాడమీలను ఇక్కడే పెట్టాలని భావిస్తున్నదని, వీటిలో అంతర్జాతీయ స్థాయి అధునాతన మౌలిక సదుపాయాలు ఉంటాయన్నారు. ఈ స్పోర్ట్స్‌హబ్‌లో స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్ కూడా ఉండేలా ఏర్పాట్లు చేయనున్నారన్నారు. ఇక్కడ కూడా ఒలంపిక్స్ స్థాయి ప్రమాణాలతో క్రీడా అకాడమీలు ఏర్పాటు చేసుకుందాం అన్నారు. అరకోర సదుపాయాలతోనే ప్రపంచ హాయ్ క్రీడాకారులు మాలావత్ పూర్ణ, నిఖత్ జరీన్, హుసమోద్దీన్, ఎండల సౌందర్య దేశం గర్వించదగ్గ స్థాయిలో నిలవడం గర్వకారణం అన్నారు. ఒలంపిక్ స్థాయిలో శిక్షణ ఇచ్చి దేశంలోనే నిజామాబాద్ కు ప్రత్యేక స్థానంలో నిలుపుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, భక్తవత్సలం, రామర్తి గోపి, నరాల రత్నాకర్, రాంభూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫెడరేషన్ అఫ్ బార్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం రోజు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అత్యవసర సమావేశమై న్యాయవాల సమస్యలు పరిష్కరించాలని తీర్మానించారు. అనంతరం జిల్లా కోర్టు ప్రధాన ద్వారం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వం తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో టెన్యూర్ పిపి నియామకం విడానని కొనసాగించాలని 41(ఏ) సిఆర్పిసి, 35 బిఎన్ఎస్ఎస్, సిఆర్పిసి అమెండ్మెంట్ చేయాలని వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ రెడ్డి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, న్యాయవాదులు డాన్పల్ సురేష్, పిల్లిశ్రీకాంత్, ఏర్రం గణపతి, వి. భాస్కర్, శ్రీధర్, విశ్వక్ సేన్, ఆశ నారాయణ, భిక్షపతి, శివాజీ భోస్లే, సాయన్న, జైపాల్, మహిళా న్యాయవాదుల కవితారెడ్డి, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నీ పరామర్శించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ



రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తమ్ రెడ్డి నిన్న అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకుని సోమవారం హైదరాబాద్ లోని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇంటికి వెళ్ళి వారి తండ్రిగారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని వారి కుటుంబాన్ని పరామర్శించిన పోచారం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, తదితరులు, ఉన్నారు.

# ఎడపల్లి సాయిబాబా 14వ వార్షికోత్సవ వేడుకలు






టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయ 14వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభ మయ్యాయి.14వ ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఈనెల 30 నుండి వచ్చే నెల 2వరకు మూడురోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు వెంకటేశ్వర శర్మ తెలిపారు.సోమవారం మొదటిరోజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాయిబాబా నామస్మరణ కార్యక్రమం చేపట్టారు. రెండవరోజు మంగళవారం సచ్చరిత్ర, బాలబాలికలకు సాంస్కృతిక కార్యక్రమాలు,క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.2న బుధవారం సద్గురువుల పటాలను ఊరేగింపు,బాబా వలన కలిగిన అనుభవాలు, సాయిబాబా అభిషేకాలు,ప్రత్యేక పూజలు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెంకటేశ్వర శర్మ తెలిపారు.భక్తులు అధికసంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

## ప్రమాదకరంగా మారిన ఖమ్మం టూ బోనకల్ రోడ్డు

టైమ్స్ ఆఫ్ వార్త- చింతకాని



ఖమ్మం టూ బోనకల్ చింతకాని మండలం పందిల్లపల్లి గ్రామం స్మశానవాటిక దగ్గర వానలకు కొట్టుకుపోయిన రోడ్డు మరమత్తులు సగం చేసి వదిలేయడంతో, మెయిన్ రోడ్ కావడంతో స్పీ డుగా వస్తున్న బైకులు కింద పడడం జరుగుతుంది. దయచేసి ఆర్ %డ% బి అధికారులు మరియు ట్రాఫిక్ పోలీస్ శాఖ బార్ గేట్స్ అడ్డుగా పెడితే ప్రమాదాలు జరగవనీ చింతకాని మండల బీజేపీ అధ్యక్షులు కొండా గోపి అధికారులను, పోలీస్ శాఖ వారిని కోరినారు.

# టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా సభ్యత్వాల నమోదు

**మండలంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి**

**టిడబ్ల్యుజేఎఫ్ ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ తరగతులకు నిర్ణయం**

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్






మండల కేంద్రాల్లో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు డిమాండ్ చేశారు.సోమవారం బోనకల్ ప్రెస్ క్లబ్ లో దేగల వేదాద్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హైదరాబాద్ లో ఏండ్ల తరబడి పెండింగ్లో ఉన్న ఇండ్ల స్థలాలు సమస్య పరిష్కారం కావడం ముదావహం అన్నారు. ఖమ్మం నగరంలో కూడా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో మూడు యూనియన్లను కలుపుకుని దసరా కానుకగా ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రయత్నిస్తుండడం హర్షణీయం అన్నారు. బోనకల్ మండలం తో పాటు మధిర నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల విలేఖరులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవ తీసుకోవాలని కోరారు. మధిర నియోజకవర్గం పరిధిలోని అందరు జర్నలిస్టులు కలిసి భట్టి విక్రమార్క ను కలవనున్నట్లు తెలిపారు.బోనకల్ ప్రెస్ క్లబ్ లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ సభ్యత్వం నమోదును పల్లా కొండలరావు ప్రారంభించారు. ప్రభుత్వ గుర్తింపు (ఆర్.ఎన్.ఐ) ఉన్న పత్రిక విలేకర్లు సభ్యత్వం నమోదు చేసుకున్నారు.బోనకల్ లో జర్నలిస్టులకు వృత్తి శిక్షణ తరగతులను తమ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పల్లా కొండలరావు తెలిపారు. ప్రతి జర్నలిస్టు శిక్షణ ద్వారా ప్రజలకు, ప్రకృతికి ప్రయోజనం కలిగించే వార్తను వ్రాయడం ద్వారా తమ గౌరవం పెంచుకోవాలన్నారు. జర్నలిస్టుకి ఎటువంటి సమస్యలు ఉన్న జిల్లా యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి అంజయ్య, బోనకల్ జర్నలిస్టులు శ్రీనివాస్ రాథోడ్, ఎస్ కే బడే,బాజీ షరీఫ్, మందా సత్యానందం, గౌతమ్, మాదార్ సాహెబ్,ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన ట్రైని ఐఏఎస్

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



మాక్లూర్ మండల ఇంచార్జ్ ఎంపీడీఓ గా ట్రైని ఐఏఎస్ సంకేత్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టా ఓరు .ఇప్పడి వరకు ఎంపీడీఓగా ఉన్న క్రాంతి స్వంతపనులపై లాంగ్లెవ్ పై వెళ్లా రు.దానితో ఎంపీడీఓ గా సంకేత్ కుమార్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భముగా నూతన ఇంచార్జ్ కు,స్పెషల్ ఆఫీసర్ ముత్తన్న ఎంపీఓ టి శ్రీనివాస్,ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 01-10-2024
6

# విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత






**జిల్లా స్థాయి సమీక్షలో మంత్రి జూపల్లి**

**ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలుపై దిశానిర్దేశం**

**పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ పనితీరులో స్పష్టమైన మార్పు తెస్తామని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంత్రి జూపల్లి సోమవారం సాయంత్రం నిజామాబాద్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ప్రగతి గురించి మంత్రి దృష్టికి తెచ్చారు. వ్యవసాయం, విద్య, వైద్యం తదితర శాఖలపై సమీక్షలో సమగ్ర చర్చ జరిపారు. జిల్లాలో 71 వేల రైతు కుటుంబాలకు రూ. 626 కోట్ల రుణమాఫీ జరిగిందని కలెక్టర్ వివరించారు. పలు సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి రుణమాఫీ జరుగలేదని, ఈ విషయమై ఉన్నతాధికారులకు పరిస్థితిని వివరిస్తూ నివేదికలు పంపామని అన్నారు.

**ప్రజలకు పారదర్శకమైన పాలన అందాల కృషి చేయాలి**

ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి జూపల్లి అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ, ప్రజలకు పారదర్శకమైన పాలన అందేలా కృషి చేయాలని హితవు పలికారు. అర్హులైన రైతులందరికీ తప్పనిసరిగా రూ. 2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. పలు సాంకేతిక కారణాల వల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ జరుగనందున, అలాంటి రైతులను క్షేత్రస్థాయిలో గుర్తించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే రాష్ట్ర స్థాయి అధికారులతో ప్రత్యేకంగా భేటీ అయ్యి సాంకేతిక ఇబ్బందులను అధిగమించి అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా స్పష్టతతో ఉన్నారని మంత్రి వెల్లడించారు. కాగా, జిల్లాలో ఈసారి అధిక విస్తీర్ణంలో వరి పంట సాగు చేస్తున్నందున అందుకు అనుగుణంగా ఎక్కువ సంఖ్యలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన చోట సన్న రకం, దొడ్డు రకం ధాన్యాలకు వేర్వేరుగా కేంద్రాలను నెలకొల్పాలని, ప్రతి కేంద్రంలోనూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా అకాల వర్షాలు కురిస్తే ధాన్యం నిల్వలు తడిసిపోకుండా సరిపడా టార్పాలిన్లు సమకూర్చాలని సూచించారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ, గత సీజన్లో జిల్లాలో 435 ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొనసాగగా, ఈసారి 505 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అవసరమైన పక్షంలో మరిన్ని కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తామని, ఈ మేరకు అన్ని విధాలుగా అధికారులను సన్నద్ధం చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా అవసరమైతే ఇతర శాఖల సిబ్బందికి సైతం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై శిక్షణ ఇచ్చి వారి సేవలు వినియోగించుకోవాలని మంత్రి జూపల్లి సూచించారు. ధాన్యాన్ని నిలువ చేసేందుకు వీలుగా అవసరమైన మేర గిడ్డంగులను గుర్తించాలన్నారు.

**నాణ్యమైన విద్యా బోధన కోసం పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలి**

విద్యాశాఖపై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.., ప్రతి ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో వసతులను మెరుగుపర్చి నాణ్యమైన విద్యా బోధన జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ప్రవేశాలను గణనీయంగా మెరుగుపడేలా ప్రతిఒక్కరు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. తరగతి గదులు, శానిటేషన్, టాయిలెట్స్, నీటి వసతి, ఫ్యాన్లు, విద్యుత్ బల్బులు వంటి కనీస సదుపాయాలు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. పాఠశాలలకు ఆంగ్ల, తెలుగు దినపత్రికలు అందేలా చర్యలు తీసుకోవాలని, డిక్షనరీని సమకూర్చాలని తద్వారా విద్యార్థుల్లో సామర్థ్యం పెంపొందేందుకు ఇవి దోహదపడతాయని మంత్రి జూపల్లి ఆశాభావం వ్యక్తం చేశారు. మౌలిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు వీలుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ విద్యా సంస్థలతో పోలిస్తే, ప్రభుత్వ బడులలో నిపుణులు, విషయం పరిజ్ఞానం కలిగిన అధ్యాపకులు ఉంటారని, పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించేలా అంకిత భావంతో బోధన విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. సమర్ధవంతంగా విధులు నిర్వర్తించే ఉపాధ్యాయులకు అవార్డులు అందించి ప్రోత్సహించాలని కలెక్టర్ కు సూచించారు.

**వారం రోజుల్లో పాఠశాలల రేష్నలైజేషన్ పూర్తి చేయాలి**

కాగా, పాఠశాలల రేషనలైజేషన్ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలని డీఈఓను ఆదేశించారు. వైద్య రంగంలోనూ స్పష్టమైన మార్పు కనిపించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పట్ల ప్రజల్లో నమ్మకం పెంపొందేలా నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నిధులలో కనీసం సగభాగం నిధులను విద్యా, వైద్య రంగాలకు వెచ్చించాల్సిన అవసరం ఉందని మంత్రి సూచించారు. డెంగ్యూ, విష జ్వరాలు, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, అధికారులు కూడా ప్రజలకు జవాబుదారిగా ఉంటూ సమర్ధవంతంగా సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వానికి వచ్చే ప్రతీ పైసా ప్రజల కష్టార్జితం అయినందున, నిధులు వృధా కాకూడదనే ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో కట్టుదిట్టంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. గత పాలకులు లెక్కకు మిక్కిలి అప్పులు చేసిన ఫలితంగా ప్రభుత్వ ఖజానాపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే అర్హులైన వారందరికీ రైతు భరోసా అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**పాలిటెక్నిక్ కాలేజీని ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేస్తాం**

నిజామాబాద్ పాలిటెక్నిక్ కాలేజీని ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేస్తామని మంత్రి జూపల్లి ప్రకటించారు. అదేవిధంగా తెలంగాణ యూనివర్సిటీకి అనుబంధంగా ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన గురించి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్ట్ ను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా గ్రంథాలయంలో ఉద్యోగ శిక్షణార్థులకు భోజన వసతి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశానికి ముందు మంత్రి జూపల్లి నిజామాబాద్ నగరంలో రూ. 6 కోట్లతో నిజామాబాద్ నుంచి నర్సీ రోడ్ మరమ్మతులు, రూ. 4.50 కోట్లతో నిజామాబాద్ – వర్ని రోడ్ మరమ్మతు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఆర్మూర్ నవనాథ్ సిద్ధులగుట్టను దర్శించుకుని, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, మార్క్ ఫెడ్ చైర్మన్ గంగారెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విజయ్ హై స్కూల్‌కు అట్లాటిక్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్



**లాస్య యాదవ్ కు ఇండివిడ్యువల్ ఛాంపియన్షిప్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో విజయ్ హై స్కూల్ ఓవరాల్ ఛాంపియన్షిప్ ను సొంతం చేస్తుందని కరస్పాండెంట్ వి. ప్రభాదేవి తెలిపారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన 10వ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో భాగంగా విజయ్ హై స్కూల్ లో చదువుతున్న పి. లాస్య యాదవ్ 60 మీటర్ల పరుగు పందెంలో, లాంగ్ జంప్ లో ఈ రెండు అంశాల్లో గోల్డ్ మెడల్ సాధించింది. అదేవిధంగా పి. శ్రీకృతి 60 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్ లో బ్రాంజ్ మెడల్ సాధించింది. అక్షయ్ షాట్ పుట్ లో బ్రాంజ్ మెడల్ అందుకోగా బాలుర లాంగ్ జంప్ లో పి. నీరజ్ బ్రాంజ్ మెడల్ సాధించారు అయితే రెండు గోల్డ్ మెడల్స్ సాధించిన లాస్య యాదవ్ ఇండివిజువల్ ఛాంపియన్షిప్ ను సొంతం చేసుకుంది. అదేవిధంగా అండర్ 16 బాలికల విభాగంలో విజయ హై స్కూల్ జిల్లా స్థాయిలోనే ఓవరాల్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయ్ హై స్కూల్ వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత విజేతలను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## రసవత్తరంగా కొనసాగుతున్న ఉమ్మడి జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

ఉమ్మడి జిల్లా స్థాయి అండ్ బాల్ టోర్నీ రసవత్తరంగా కొనసాగుతోంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ సంయుక్త సహకారంతో స్థానిక డిఎస్ఏ మినీ స్టేడియంలో ఈ టోర్నీ నిర్వహిస్తున్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాసిన్ తరాడియ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. నిజామాబాద్ అర్బన్ పి ఈ టి అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ అజ్మత్ ఖాన్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ కు నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బాలుర విభాగంలో 18, బాలికల విభాగంలో 16 జట్లు పాల్గొన్నాయి. వీరిలో బాల బాలికలకు వేరువేరుగా ఒక్కో మ్యాచ్ కు 20 నిమిషాలు చొప్పున మ్యాచులు నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి హెచ్డిఎఫ్ సెక్రటరీ నాగమణి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు హాకీ శ్రీనివాస్, ఎమ్. శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, కిషోర్, చౌహన్ సుమన్ నాయక్, జి. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మోపాల్ లో ఉచిత వైద్య శిబిరం




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ప్రపంచం వృద్ధుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ ఫోరం విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సహకారంతో సోమవారం మోపాల్ మండల కేంద్రంలో మనోరమ హాస్పిటల్స్ వారు వృద్ధుల కొరకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మల్లు స్వరాజ్యం ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ రవీంద్రనాథ్ సూరి ప్రారంభిస్తూ వృద్ధుల పట్ల సమాజం చిన్న చూపు చూడటం సరైనది కాదని, వృద్ధులకు ప్రభుత్వం అనేక హక్కులు ప్రభుత్వం కల్పించిందని వారసులు అర్థం చేసుకొని వారి సంక్షేమం చూడాలని ఆయన అన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్రావు మాట్లాడుతూ వృద్ధుల అనుభవాన్ని వినియోగించుకున్న వారు అభివృద్ధి పథంలోకి వెళ్తారని ఇక్కడ వైద్య శిబిరం ఎంతో సంతృప్తిని కలిగించిందని ఆయన అన్నారు. సీనియర్ సిటిజన్స్ ఫోరం రాజా గౌడ్ మాట్లాడుతూ వృద్ధుల పట్ల శత వివక్షత ఉండకూడదని నిత్యం వారితో ఆయన అన్నారు. పెన్షనర్ యూనియన్ నాయకులు మదన్మోహన్ ప్రసాద్ రావు వీడిసి నాయకులు జనార్ధన్, గోవర్ధన్, నవీన్ రెడ్డ, దమ్మడి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు. మనోరమ ఆసుపత్రి డాక్టర్లు శరన్ రాజేష్, శివాని, నేహా వైద్య సిబ్బంది పాల్గొన్నారు ఈసీజీ, పంపావా 2డి ఎకో, గుండె సంబంధిత టెస్టులు ఉచితంగా చేశారు. మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపుగా 250 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు.

## నారాయణపురం పోలీస్ వారి హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పట్టణంలో గాని గ్రామాల్లో గాని దసరా పండుగ సందర్భంగా కొంతమంది వ్యక్తులు లాటరీ పేరుతో ప్రజలను మోసం చేస్తూ అక్రమ పద్ధతిలో డబ్బులు సంపాదించాలి అనే ఉద్దేశంతో 100, 200, 99, 51, రూపాయలు కొట్టు మేక పట్టు మరియు గిఫ్ట్ ను పట్టు అని మభ్యపెట్టి అక్రమ దందా చేస్తున్నారు. ఇట్టి లాటరీ సిస్టం తెలంగాణ గవర్నమెంట్ చేత నిషేధించబడింది. ఈ లాటరీ స్కీములను ఎవరైనా నిర్వహించినట్లయితే వారి పైన చట్టపరమైన చర్య తీసుకోబడును సంస్థాన్ నారాయణపురం ఎస్సై జె జగన్ తెలిపారు.

## జిల్లాస్థాయి ఖో ఖో టోర్నీకి అర్బన్ జట్లు ఖరారు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్



జిల్లా స్థాయి అంతర్ పాఠశాలల ఖో ఖో టోర్నమెంట్ కోసం నిజామాబాద్ అర్బన్ బాలబాలికల జట్ల ఎంపికల ప్రక్రియ పూర్తయింది. నిజామాబాద్ అర్బన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ అజ్మత్ ఖాన్, మీసాల ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక డి.ఎస్.ఏ మినీ స్టేడియంలో ఈ ఎంపికలు నిర్వహించారు. అండర్ 14 బాలబాలికలకు నిర్వహించిన ఈ ఎంపికలలో నిజామాబాద్ అర్బన్ పరిధిలోని సుమారు 22 పాఠశాలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఒక్కో పాఠశాల నుంచి నలుగురు క్రీడాకారుల చొప్పున అనుమతించారు. వీరిని జట్లుగా విభజించి పోటీలో నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా జట్లు మంగళవారం జరగనున్న జిల్లా స్థాయి అంతర్ పాఠశాలల ఖో ఖో టోర్నీలో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు శ్రీనివాస్, సంతోష్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## 22వ నేషనల్ కరాటే అకాడమీ ఛాంపియన్షిప్ మిర్యాలగూడ 2024 పోటీలు

**ఉత్తమ ప్రతిభ కనపరచిన తుంగతుర్తి విద్యార్థిని విద్యార్థులు**

**డాక్టర్ సుమన్ తల్వార్ షోటో అకాడమీ చైర్మన్**

**బూడిద సైదులు అకాడమీ ఫౌండర్ టెక్నికల్ డైరెక్టర్**

**కరాటే మాస్టర్ బోంకూరి అరుణ**

టైమ్స్ ఆఫ్ వార్త–సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషియన్ బిల్డింగ్ ఆవరణలో సుమన్ తల్వార్, షోటో ఖాన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన, కరాటే, కుంగ్ ఫూ, ఛాంపియన్ షిప్ లో సత్తా చాటిన తుంగతుర్తి మండల విద్యార్థిని, విద్యార్థులు. వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో , కేజీవీబీ, జడ్పిహెచ్ఎస్ ( గర్ల్స్)ప్రాథమిక పాఠశాల,శ్రీ విద్యా భారతి పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు,కటాస్, సెల్ఫ్, డిఫెన్స్, ఫైటింగ్, వివిధ భాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, గోల్డ్-10, సిల్వర్ 8, బ్రాంజ్ -9, మెడల్స్ సాధించారని కరాటే మాస్టర్ బొంకూరి అరుణ తెలియజేశారు.

TIMES OF VARTHA (01-10-2024)MMM_times of varha main (13-2).qxd 10/1/2024 6:08 AM Page 7



## యువకుల సహకారంతో గ్రామ అభివృద్ధి

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



గ్రామాభివృద్ధికి యువకుల సహకారం అభినందనీయం అని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి వెంకట్‌రెడ్డి అని అన్నారు. నాగారం మండలం మాచిరెడ్డిపల్లె గ్రామంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులు లేక గ్రామంలో లైట్లు లేక అంద కారంలో కొట్టుమిట్టాడడంతో ఆ గ్రామ యువకులు చేయి చేయి కలిపి 35 వేల రూపాయలు పోగు చేసి గ్రామానికి సంబంధించిన మొత్తం వీధిలైట్లను కొనుగోలు చేసి గ్రామపంచాయతీ, నాయకులకు సిబ్బందికి అప్పగించారు. ఆ యువకులను గ్రామస్తులు శాలువ తో సత్కరించారు . గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శీల కృష్ణమూర్తి, పిన్నపరెడ్డి సోమిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వడ్డే యాదగిరి తో పాటు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

**రైతులు చిరు ధాన్యాల వైపు మొగ్గు చూపాలి : ఎమ్మెల్యే**



టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మండల సామెల్ అన్నారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో ఆగ్రో ఫెడ్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్ షాపును ప్రారంభించి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమన్నారు. ఈ సీజన్ నుండి రైతులు పండించిన రూ.500ల బోనస్ అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. జనవరి ఒకటో తారీకు నుండి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సన్న బియ్యం అందజేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారని అన్నారు. రైతులు వరి పత్తితో పాటు చిరు ధాన్యాల వైపు మొగ్గు చూపాలని సూచించారు. రైతు రుణమాఫీ కింద నాగారం మండల పరిధిలో 45 కోట్ల 69 లక్షల పై చిలుకు రుణమాఫీ చేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయం ముఖ్యమంత్రి ఫోటో పెట్టాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు అమ్మి రైతులని మోసం చేయవద్దని కోరారు. నాఫెడ్ సంస్థల ద్వారా అందే ప్రయోజనాలను రైతులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బ్రహ్మయ్య ఎంపీడీవో ధారా శ్రీనివాస్ ఏవో కృష్ణ కాంత్ ఏపిఎం శోభారాణి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆకుల బుచ్చిబాబు నియోజకవర్గ నాయకులు సుంకరి జనార్ధన్ మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య పిఏసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం అనంతుల వెంకటయ్య కడారి సోమయ్య సైదులు నా ఫెడ్ సంస్థ సీఈవో మల్లేష్ చైర్మన్ కోడి కంటి సంధ్య వైస్ చైర్మన్ కుంభం లింగయ్య డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు యత్నిస్తున్న తల్లీ కూతుళ్ళను కాపాడిన విఆర్ఏ...




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తల్లీ కూతుళ్ళు ఇద్దరు చెరువులో దూకి ఆత్మహత్యకు యత్నిస్తుండగా విఆర్ఏ కాపాడిన ఘటన ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామశివారులో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నిజామాబాద్ పట్టణంలోని గాజులపేట్ కు చెందిన సోమిడి మంజుల అనే 36 ఏండ్ల మహిళ తన5 ఏండ్ల కూతురుతో కలిసి సోమవారం ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులోని అశోక్ సాగర్ చెరువు వద్ద తచ్చాడుతుండగా పొలం పనులు ముగించుకొని తిరిగి గ్రామానికి వెళ్తున్న స్థానిక విఆర్ఏ మాదస్తూ కరుణాకర్ గమనించి వారిని వివరాలు అడిగాడు. ఎలాంటి సమాధానం ఇవ్వకపోవడంతో ఆత్మహత్య యత్నానికి పాల్పడేందుకు వెళుతుందని స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొనే వరకు ఆత్మహత్య యత్నాన్ని నిలువరించి కాపాడాడు.అక్కడికి చేరుకున్న పోలీసులు వెంటనే తల్లీ కూతులిద్దరిని విచారించగా సోమిడి మంజుల తల్లిగారి స్వస్థలం జాన్కంపేట్ అని తేలడంతో ఆమెను తల్లికి సోదరుడుకి అప్పగించారు. అయితే మంజులకు మతిస్థిమితం సరిగా లేనందునే ఇలా ప్రవర్తిస్తుందని,అప్పుడప్పుడు ఇలాంటి చర్యలకు పాల్పడు తుందని ఆమె సోదరుడు సాయిలు తెలిపారు.ఈమేరకు తల్లీకూతుళ్ళ ప్రాణాలు కాపాడిన విఆర్ఏ మాదస్తూ కరుణాకర్ ను స్థానికులు, పోలీసులు అభినందించారు.



# సమాజ మార్పు కోసం జరిగే పోరాటాలే భవిష్యత్ తరాలకు ఆదర్శం

**ఓయూలో పి.డి.ఎస్.యు.50 వసంతాల స్వర్ణోత్సవాల భారీ విద్యార్థి ర్యాలీ**

**ఠాగూర్ ఆడిటోరియంలో సభ**

**ముఖ్య వక్తగా ముంబై హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ కోల్సా పాటిల్**

టైమ్స్ఆఫ్ వార్త-హైదారాబాద్:







సమాజంలో జరిగే పోరాటాలే భవిష్యత్ తరాలకు ఆదర్శాలౌతాయని, రాజ్యం, పాలకులు వారి మనుగడ కోసం సమాజ మార్పు కోసం జరిగే పోరాటాలను, పౌరుల ప్రజాస్వామిక హక్కులను ఎంతగా అణచివేయాలని చూస్తే అంతకు రెట్టింపు గౌరవం భవిష్యత్తులో ప్రజలు ఇస్తారని ముంబై హైకోర్టు రిటైర్డ్ జడ్జి, జస్టిస్ కోల్సా పాటిల్ అన్నారు. సోమవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పి.డి.ఎస్.యు.50 వసంతాల స్వర్ణోత్సవ సభను పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుండి ఠాగూర్ ఆడిటోరియం వరకు రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చిన వేలాదిమంది విద్యార్థులతో భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జీనా హై తో మర్ నా సీకో– కదం కదం పర్ లడ్ నా సికో అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ప్రస్తుత, పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు విద్యార్థి అమరవీరులకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో జస్టిస్ కోల్సా పాటిల్, సెంట్రల్ యూనివర్సిటీ జి.హరగోపాల్, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ, పి.డి.ఎస్.యు. పూర్వ విద్యార్థి ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం, ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, గుమ్మడి అనురాధ, ప్రజా సంఘాల నాయకులు ప్రియం, సిహెచ్ శిరోమణి, ఎం.హన్మేష్, పిడిఎస్ యు పూర్వ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ ఎల్ పద్మ, బోయినపల్లి రాము, పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ జూపాక శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశాన్ని మతోన్మాద ఫాసిజం ఆవహిస్తున్నదని ఇది దేశ లౌకిక వ్యవస్థకు, ప్రజల ఐక్యతకు చాలా ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. నేడు దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల హక్కులు హరించబడుతున్నాయని, బిజెపి, సంఘ్ పరివార్ శక్తుల దాష్టీకాలను ఎదిరించలేని నిస్సహాయ స్థితిలో అణగారిన వర్గాల ప్రజలు జీవచ్ఛవాల్లా బ్రతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 54 ఏళ్ల క్రితమే ఉస్మానియా యూనివర్సిటీలో కుల, మతోన్మాదం యొక్క ప్రమాదాన్ని జార్జి రెడ్డి పసిగట్టి ప్రతిఘటించాడని, విద్యార్థుల్లో శాస్త్రీయ, ప్రగతిశీల, సమానత్వ భావాలను పెంపొందించాడని గుర్తు చేశారు. దేశంలో విద్య రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్, కార్పొరేట్, పెట్టుబడిదారి శక్తులకు కట్టబెట్టి పూర్తిగా వ్యాపారమయం చేసిందని దీంతో ప్రజలు డబ్బులు పెట్టి చదువును కొనుక్కునే పరిస్థితికి నెట్టి వేయబడ్డారని అన్నారు. 78 ఏళ్ల స్వాతంత్ర పాలనలో దేశములోని పేదలకు ఉచిత నాణ్యమైన విద్య, వైద్యం అందించడంలో ప్రభుత్వాలు విఫలమైనాయని దుయ్యబట్టారు. ఈ స్వర్ణోత్సవ సభకు వెస్ట్ బెంగాల్ నుండి ప్రియం, కర్ణాటక నుండి సరోవర్, అస్సాం మనోజ్ టీక్రీ, ఢిల్లీ తిరుపతి, ఆంధ్రప్రదేశ్ రాజేష్ లు ప్రతినిధులుగా హాజరై సందేశాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, కాంపాటి పృథ్వి, ప్రవీణ్, సహాయ కార్యదర్శి భాస్కర్, నరేందర్, అఖిల్, కర్క గణేష్, వెంకటేష్, లక్ష్మణ్, రాజేష్, సాయికుమార్, సురేష్, అనిల్, నరేష్, కావ్య తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని సీసీ రోడ్డుపై కలెక్టర్‌కు పిర్యాదు

**రామవరంలో నాణ్యత లేకుండా సిసి రోడ్డు నిర్మిస్తున్న కాంట్రాక్టర్, స్పందించని అధికారులు**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వర్ధన్నపేట మండలం రామవరం గ్రామంలో గతంలో డాంబర్ రోడ్డు 12 ఫీట్లు ఉండేది. దానిపై సిసి రోడ్డు 18 ఫీట్లు శాంక్షన్ అయింది. డాంబర్ రోడ్డు కింద ఉన్న కంకరను ఆట ఇటు మూడు 3 ఫీట్లు ఆరించుల లోతు పాత కంకరను డోజర్ తో నెట్టించి, కాంట్రాక్టర్ చేతులు దులుపుకునే ప్రయత్నంలో ఉన్నాడని, విషయంపై రోడ్డు ఇంజనీరింగ్ పరిశీలన చేసిన తర్వాత పనులు చేపట్టాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ మాత్రం తనకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నాడని రామవరం గ్రామస్తుడు ఆకోజు సాంబయ్య సోమవారం జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....నాణ్యత లేని రోడ్డు కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. దీనిపై అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. కాంట్రాక్టర్ పాత కంకరను పై పైన వేసి, టిప్పర్లతో హడావిడిగా తొందరగా పనులు చేస్తున్నారని, వెంటనే దీనిపై అధికారులు స్పందించి, కాంట్రాక్టర్ నాణ్యమైన రోడ్డును రామవరంకు అందించాలని అధికారులను కోరారు. రోడ్డుపై కాంట్రాక్టర్ సూపర్వైజర్ ను వివరణ కోరితే ఆయన స్పందన.... గవర్నమెంట్ ప్రకారం 3 ఇంచుల కంకర పోసి రోడ్ వేస్తామని, నాకు పై అధికారులు ఎలా చెప్తే నేను అలాగే చేస్తా అని నిర్లక్ష్యంగా వ్యవహరించాడని, కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి ఏఈ కి ఫోన్ చేసి జరిగిన విషయం చెప్తే ఫోన్ కట్ చేశాడనీ ఆకోజు సాంబయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. అందుకే ఈ విషయంపై వరంగల్ జిల్లా కలెక్టర్ కి సోమవారం ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే వాస్తవాలు పరిశీలన చేసి రోడ్డు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంచి క్వాలిటీతో రామవరం సిసి రోడ్డును వేయాలని రామవరం గ్రామస్థులు కోరుకుంటున్నారు.

## అసిస్టెంట్ సిటీ ప్లానర్ పదవి విరమణ..

**శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సోమవారంనాడు కూకట్ పల్లి జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీధర్ గౌడ్ ని గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు కలసి ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ తర్వాత వారి శేష జీవితాన్ని ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ అధ్యక్షులు కే.రాజారెడ్డి, వైస్ చైర్మన్ సమ్మెట ప్రసాద్, జనరల్ సెక్రెటరీ పురాణం విశ్వనాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హజ్రత్ ప్రసాద్, కె.వి రామకృష్ణ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు సుమ, రమణ, చక్రపాణి, వి రామ్ కుమార్, కే శంకర్ ఎసిపి శ్రీధర్ గౌడ్ పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సత్కరించారు...

## వాహ్ తాజ్ మహల్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఇంచార్జి బండి రమేష్

**కార్యక్రమం లో పాల్గొన్న శేరి సతీష్ రెడ్డి, జీవిఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ ఫోరం మాల్ దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన వాహ్ తాజ్ మహల్ ఎగ్జిబిషన్ ను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాట్లను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు రోబోటిక్ కన్స్యూమర్ స్టాల్స్ ఎమ్యూజ్మెంట్ పార్క్ రెస్టారెంట్ కళంకారి వస్త్రాలు అంటే 100 స్టాల్స్ ఏర్పాటు చేశారు ఈ ఎగ్జిబిషన్ నిర్వహణలో తమకు 39 సంవత్సరాల అనుభవం ఉందని నిర్వాహకులు రాజశేఖర్ రెడ్డి భరత్ రెడ్డి తెలిపారు పార్టీ నాయకులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరావు, ప్రవీణ్, ఫణి ,పొడుగు అప్పారావు, శివ చౌదరి, బచ్చుమల్లి, రజిత, సంధ్య పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తాం

**టీయుడబ్ల్యూజే(ఐ జెయు) మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు**

**కూకట్ పల్లి లో దరఖాస్తుల స్వీకరణ**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జర్నలిస్టుల సంక్షేమమమే ద్యేయంగా టీయుడబ్ల్యూజే(ఐ జెయు) పని చేస్తుందని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు తెలిపారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏఎస్ రాజు కమ్యూనిటీ హాల్లో జరిగిన వర్కింగ్ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జర్నలిస్టుల విలువలు నానాటికి పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు స్వీయ నియంత్రణతో విధి నిర్వహణలో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజులో జర్నలిజానికి మరింత గడ్డుకాలం రానందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం గత పది సంవత్సరాలుగా యూనియన్ అనేక పోరాటాలు చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం చేపడుతున్నటువంటి విలేకరుల వివరాల సేకరణ అనంతరం నియోజకవర్గాల వారీగా లిస్టులను తయారుచేసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి అందజేస్తామని స్పష్టం చేశారు. ఆయన నుంచి ప్రభుత్వానికి నివేదిక అందజేసేందుకు రాష్ట్ర యూనియన్ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. సంఘాల కతీతంగా నియోజకవర్గంలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల వివరాలను సేకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు అసలు ఎవరు కొసరు ఎవరు అనేది తేల్చాల్సిన బాధ్యత మనపైనే ఉందని స్పష్టం చేశారు. అర్హులందరినీ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల నుంచి ఇండ్ల పట్టాల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కరీం, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రంజిత్, జిల్లా నాయకులు నవీన్ రెడ్డి, తిరుపతి,గంగరాజు, నరసింహారావు, సీనియర్ జర్నలిస్టులు వెంకటేశ్వర్ రావు, మురళీ , నిమ్మల శ్రీనివాస్, హరిబాబు,సామెల రాము తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (01-10-2024)MMM_times of varha main (13-2).qxd 10/1/2024 6:08 AM Page 8



# బతుకమ్మ కుంట పార్కులో బతుకమ్మ పండుగ పనుల పర్యవేక్షణ చేసిన శేరి సతీష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ ఆడే మహిళలకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా బతుకమ్మ కుంట పార్కులో జరిగే పనులను పర్యవేక్షించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న ఆజ్ఞ మేరకు కూకట్పల్లి ఇన్చార్జి బండి రమేష్ సహకారంతో పార్కులో పనులను పరిశీలించి అక్కడ మహిళలకు భరోసా తెలియజేయడమైనది సద్దుల బతుకమ్మ రోజు వరకు అక్కడ అన్ని సౌకర్యాలు కలిగించే లాగా జిహెచ్ఎంసి యంత్రాంగం తో మాట్లాడటం జరిగింది. కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి , మార్కెట్ కమిటీ ఫణీంద్ర, రేష్మ, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ గుప్తా, శ్రీధర్ చారి బాబురావు ఎల్ఐజి అసోసియేషన్ సభ్యులు సరస్వతి, సత్యనారాయణ, నాయకురాళ్లు పాల్గొన్నారు..

# కష్ట కాలంలో ప్రజలుకు అండగా ఉందాం.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి


కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు.. ఇందులో ప్రధానంగా.. ప్రజా సమస్యలపై ప్రతినిత్యం వారికి అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉండాలని అలాగే ఎక్కడైనా రోడ్లు డ్రైనేజీ సమస్యలు ఉంటే తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లాలని హైడ్రా కి సంబంధించి ప్రజల్లో ఒక భయం ఏర్పడిందని దీనిని తుడిచిపెట్టే బాధ్యత మనపై ఉందని పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా బతుకమ్మ ఉత్సవాలు కూడా ప్రారంభమవుతున్న సందర్భంగా వేడుకలకు ఎక్కడ ఆటంకం కలగకుండా శాంతిభద్రతలను కాపాడుతూ ముందుకు వెళ్లాలని సూచించారు... ప్రతినిత్యం ప్రజా శ్రేయస్సు కోసమే పోరాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ పెండింగ్ పనులు కూడా పూర్తిచేసే బాధ్యత తీసుకోవాలని తెలిపారు.

# శ్రీనిధిలో అవకతవకలు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల పరిధిలోని కరివిరాల,రావులపల్లి గ్రామాలలో స్త్రీ నిధిలో అవకతవకలు, నిధుల దుర్వినియోగం పై జిల్లా కలెక్టర్, డిఆర్డిఓ వెల్లడించిన వివరాలు. కరివిరాల గ్రామం నందున 4 లక్షల 50 వేలు ఉండగా, రావులపల్లి గ్రామం నందు రూ.15 లక్షలు సంఘ వివోఏ లు వారు సొంతగా వాడుకున్నారు. ఇవి నామమాత్రంగానే బహిర్గతమైన వివరాలు. కానీ గొట్టిపర్తి, వెంపటి, తుంగతుర్తి, బండ రామారం లాంటి గ్రామాలలో సుమారుగా 20 లక్షల నుంచి కోటి రూపాయల అవినీతి జరిగినట్లు అంచన. తుంగతుర్తి మండల ప్రజలందరూ తమ గ్రామాలల్లో తమ యొక్క శ్రీనిధి చెల్లింపు వివరాలను వి వో ఏ దగ్గర నమోదు చేసినటువంటి పుస్తకము మరియు తుంగతుర్తి వెలుగు ఆఫీస్ నందు శ్రీనిధి అకౌంట్ నందు చెక్ చేసుకుని, ప్రజలు తమ కష్టపడి కడుతున్నటువంటి లోను వివరాలు తెలుసుకొని జాగ్రత్త పడగలరని తెలియజేస్తు. అదే విధంగా సామాన్య మధ్య తరగతి కుటుంబాల మహిళల కోసం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం స్త్రీ నిధి ద్వాక్రా లాంటి సంఘాలు, పొదుపు సంఘాలతో,చిన్న మొత్తం రెండువేల రూపాయల నుండి నుండి లక్ష రూపాయల వరకు లోన్లు ఇస్తున్నారు. ఇట్టి లోన్లు తమ పిల్లల చదువుల కోసం ఇంటి ఆర్థిక అవసరాల కోసం,చిరు వ్యాపారాల కోసం,మహిళలు వినియోగించుకొని తిరిగి నెల నెల సక్రమంగా చెల్లించిన యెడల ప్రజల రక్తం రుచిమరిగిన ఈ డి ఆర్ డి ఏ -డి ఆర్ డి వో లో సెర్ప్ లో ఉన్నటువంటి వి వో ఏ ,సీసీ ,ఏపీఎం లు మూకుమ్మడిగా దోచుకుంటున్నారు. వీరిపైన జిల్లా కలెక్టర్కి పదుల సంఖ్యలో ఫిర్యాదులు చేయడం జరిగింది. వీటిపై విచారణ చేపట్టి, అధికారులపై తాగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

# బోనకల్ పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కేసులు నమోదు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. సోమవారం బోనకల్లు పోలీస్ స్టేషన్ పనితీరు ను పరిశీలించేందుకు అకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని, పోలీస్ స్టేషన్లకు వచ్చే అర్జీల విచారణ కోసం అప్పగించే భాధ్యతలను సెక్టార్ పోలీస్ అధికారులకు సిరియస్ గా తీసుకొని విచారణ చేపట్టాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని అన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై చేపట్టిన విచారణ నివేదికలను, రికార్డులను ఈ సందర్భంగా పరిశీలించారు.

# రాజకీయాలకు దేవుళ్లనైనా దూరంగా ఉంచండి

న్యూఢిల్లీ : తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో ప్రసాదంగా అందించే లడ్డూల తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగంగా చేసిన ఆరోపణలపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు విచారణలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి ఇలాంటి ప్రకటనలు చేయడంలోని ఔచిత్యాన్ని సుప్రీం ప్రశ్నించింది. కల్తీ నెయ్యి వాడినట్లు ల్యాబ్ నివేదిక ప్రాథమికంగా చూపలేదని ధర్మాసనం మౌఖికంగా గమనించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవు పలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలేమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని ప్రశ్నించింది. తిరుపతి లడ్డూ వివాదంపై కోర్టు పర్యవేక్షణలో లేదా విచారణ జరిపించాలని వైసీపీ ఎంపీ, టీటీడీ మాజీ చైర్మెన్ వైవి సుబ్బారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు సుబ్రమణ్యస్వామి, చరిత్రకారుడు విక్రమ్ సంపత్, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు దుష్యంత్ శ్రీధర్, సుదర్శన్ న్యూస్ యాంకర్ సురేష్ చవాన్కే దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్ గవారు, జస్టిస్ కెవి విశ్వనాథన్లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ఈ వివాదంపై సీబీఐ విచారణ అవసరమా? లేదా అనేదానిపై కేంద్రం నుంచి సూచనలు కోరాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ధర్మాసనం కోరింది. అనంతరం కేసును గురువారానికి వాయిదా వేసింది.

### కల్తీ జరిగిందనే వాదనకు ఎటువంటి ఆధారం లేదు

ఈ ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించినప్పుడు ఈ అంశంపై బహిరంగ ప్రకటన చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ధర్మాసనం ప్రశ్నించింది. కల్తీ జరిగిందనే వాదనను ధ్రువీకరించడానికి ఎటువంటి ఆధారం లేదని పేర్కొంది. లడ్డూలను తయారు చేయడానికి జంతువుల కొవ్వును ఉపయోగించినట్లు కచ్చితంగా నిర్ధారించడానికి సీఎం వద్ద ఏవైనా ఆధారాలు న్నాయా? అని జస్టిస్ గవారు ప్రశ్నించారు. రిపోర్టు ప్రకారం నెయ్యి నమూనాలు తిరస్కరించబడ్డాయని జస్టిస్ విశ్వనాథన్ అన్నారు. మీరు విచారణకు ఆదేశించినప్పుడు మీడియా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఏంటి? అని ప్రశ్నించారు. కనీసం దేవుళ్లనైనా రాజకీయాలకు దూరంగా ఉంచాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది. లడ్డూలో కల్తీ జరిగిందని నిర్ధారించారా? లడ్డూలను టెస్టింగ్కు పంపారా? కల్తీ జరిగిందని గుర్తించిన తరువాత ఆ నెయ్యిని లడ్డూ తయారీలో వినియోగించారా? అలా వినియోగించినట్టు ఆధారాలు లేవు. విచారణ జరగకుండానే లడ్డూ కల్తీ జరిగిందని ప్రకటన చేయడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోంది. బహిరంగంగా మాట్లాడే ముందు వాటిని పరీక్షించడం అవసరం కాదా? అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. సుబ్రమణ్యస్వామి తరపు సీనియర్ న్యాయవాది రాజశేఖర్ రావు వాదనలు వినిపిస్తూ తాను కూడా ఒక భక్తుడినేని, ఇది ఆందోళన కలిగించే విషయమని అన్నారు. కల్తీ నెయ్యికి సంబంధించి చేసిన ప్రకటన చాలా చిక్కులు కలిగి ఉందని, అనేక ఇతర సమస్యలను లేవనెత్తుతుందని పేర్కొన్నారు. మత సామరస్యానికి భంగం కలిగిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి ఏ ప్రాతిపదికన అలాంటి ప్రకటన చేశారనే దానిపై ఆందోళన చెందుతున్నామని పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన వ్యక్తి బహిరంగ ప్రకటన చేసినప్పుడు ఆధారాలు ఉండాలని, రాజకీయ జోక్యాన్ని అనుమతి స్తారా? అని అన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ స్పందిస్తూ వ్యతిరేకించారు. ఈ పిటిషన్లు విశ్వసనీయమైనవి కావని, ప్రస్తుత ప్రభుత్వంపై దాడి చేయడానికి మాత్రమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిట్ను నియమించిందని తెలిపారు.

### రిపోర్టుపై రెండో అభిప్రాయం తీసుకోవాలి

ఎస్జి తుషార్ మెహతా జోక్యం చేసుకుని ఇది విశ్వాసానికి సంబంధించిన విషయమని, ఎవరు బాధ్యులు, ఏ ఉద్దేశంతో చేశారో దీనిని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. "ల్యాబ్ రిపోర్టులో కొన్ని అంశాలు అనుమతిం చినట్లుగా లేవు. రిపోర్టు స్పష్టంగా లేదు. మీకు జులైలో నివేదిక వచ్చింది. సెప్టెంబర్ 18న బహిరంగంగా మాట్లాడారు. మీకు కచ్చితంగా తెలియకపోతే, మీరు ఎందుకు బహిరంగంగా మాట్లాడారు?" అని జస్టిస్ విశ్వనాథన్ ప్రశ్నించారు. లడ్డూల తయారీలో ఆ నెయ్యి వాడారా? అని జస్టిస్ గవారు ప్రశ్నించారు. దీనికి స్పందించిన టీటీడీ తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రా విచారణకు ఆదేశించామని తెలిపారు. ఇలాంటి నివేదిక వచ్చినప్పుడు , రెండో అభిప్రాయం తీసుకోవాలనే వివేకం లేదా? ఇందులో మొదటిది, ఈ నెయ్యి ఉపయోగించినట్లు రుజువు కాలేదు. రెండోది రెండో అభిప్రాయం తీసుకోలేదు" అని జస్టిస్ విశ్వనాథన్ అన్నారు. దీని ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తును కొనసాగించడానికి అనుమతించాలా? లేదా దర్యాప్తును వేరే ఏజెన్సీకి బదిలీ చేయాలా? అనేది తెలియజేయాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు ధర్మాసనం సూచించింది.

# ఇవేం కూల్చివేతలు ?

మొదటి పేజీ తరువాయి)..



ఉద్యోగులు అందరికీ ఆదివారం సెలవుదినం. అలాంటిది సెలవు దినాలలో మీరు ఎందుకు పనిచేస్తున్నారని కూడా రంగనాథ్ను హైకోర్టు ప్రశ్నించింది.. చట్టప్రకారం నడుచుకోకపోతే తర్వాత ఇబ్బంది పడాల్సి వస్తుందని తహసీల్దార్ను కోర్టు హెచ్చరించింది. రాజకీయ నేతలు చెప్పారనో, పై అధికారులు ఆదేశించారనో అత్యుత్సాహంతో పనిచేస్తే ఆ తర్వాత ఇబ్బంది పడతారంటూ అధికారులను హెచ్చరించింది. హైడ్రా కేవలం కూల్చివేతలపైనే దృష్టి పెడుతున్నట్లు హైకోర్టు భావిస్తుందన్నారు. అక్రమ కట్టడాలు కడుతుంటే నిలుపుదల చేయాలని.. లేదా సీజ్ చేయాలని కానీ నిబంధనలు ఉల్లగించి ఆదివారం కూల్చడం ఏంటి అని ప్రశ్నించింది. "ఆక్రమణలకు అడ్డుకట్టవేసేందుకు హైడ్రా ఏర్పాటు చేయడాన్ని మేము కూడా అభినందించాం కానీ హైడ్రా వ్యవహరిస్తున్న తీరు బాగులేదు" అని హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది.

### 'ఆక్రమణల తొలగింపు ఒక్కటే హైడ్రా డ్యూటీ కాదు'

హైడ్రాకు ఉన్న విధుల్లో ఆక్రమణల తొలగింపు కూడా ఒకటని, కేవలం ఇదొక్కటే హైడ్రా డ్యూటీ కాదని హైకోర్టు గుర్తు చేసింది. అసలు హైడ్రా కున్న చట్టబద్ధతపై కూడా హైకోర్టు నిలదీసింది. నిబంధనలు పాటించకుంటే హైడ్రా ఏర్పాటు పై స్టే ఇవ్వాల్సి వస్తుందని కోర్టు హెచ్చరించింది. చట్టప్రకారం రిజిస్ట్రేషన్ పూర్తిచేసి, స్థానిక సంస్థల అనుమతి తీసుకున్నాకే ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని కోర్టు గుర్తు చేసింది. అయితే, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో సామాన్యులు నష్టపోవాల్సి వస్తోందని వ్యాఖ్యానించింది. ఒక్కరోజులో హైదరాబాద్ను మార్చాలనుకోవడం సరికాదని, ఎఫ్టిఎల్ నిర్ధారించకుండా అక్రమాలను ఎలా తేలుస్తారని నిలదీసింది. అనంతరం కేసు విచారణను ఈ అక్టోబర్ 15కు వాయిదా వేస్తూ అప్పటి వరకు యథాతథ స్థితిని కొనసాగించాలని హైకోర్టు ఆదేశించింది.

# ఏకశిలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు





టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:

హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఖమ్మం హైవేలోని ఏకశిల సి.బి.ఎస్.ఇ. అండ్ స్టేట్ స్కూల్స్ లో సుమారు రెండు వేల మందితో ముందస్తు బతుకమ్మ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యా సంస్థల చేర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ....అందరికీ తెలంగాణలో అతి పెద్ద పండుగైన బతుకమ్మ, విజయదశమి పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం అవతరించాక బతుకమ్మ పండుగ విశిష్టత దేశ వ్యాప్తమైందని, బతుకమ్మ పండుగ ప్రత్యేకత, విధి విధానాలను విద్యార్థులకు వివరించి, ఇది అందరూ సోదరభావంతో, ప్రేమానురాగాలతో జరుపుకునే పండుగని, సమస్త మానవాళిని ప్రకృతితో మమేకం చేయటమే ఈ పండుగ లక్ష్యమన్నారు. సాధారణంగా ఈ సమయంలో హానికారక దోమల వంటి కీటకాలను సంహరించాటానికి బతుకమ్మలో ఉపయోగించే తంగేడు, గుణుగు, గుమ్మడి, బీర, తామర తదితర ఔషధ మొక్కల పూల నుండి వచ్చే, నీటిలో వేస్తే విడుదలయ్యే రసాయనాలు దోహదం చేయటమే కాక, సకల ఆరోగ్య సమస్యల నుండి రక్షింపబడతామని హితవు పలికారు. ఈ వేడుకలలో ఏకశిల ఉపాధ్యాయినిలు, విద్యార్థినులు రంగు రంగుల సాంప్రదాయక నూతన దుస్తులతో, ప్రకృతి నుండి తెచ్చిన తీరొక్క రంగు పువ్వులతో పేర్చిన అందమైన బతుకమ్మలు చేతబూని, ఆట పాటలతో పాఠశాల పెద్దల్ని ఆహ్వానించి, ధూప, దీపాలతో గౌరమ్మ సహిత భారీ బతుకమ్మను వెంపల్ చెట్టు మొదట పెట్టి, ప్రకృతిని కంటికి రెప్పలా కాపాడుతామని, తెలంగాణ సంప్రదాయాల్ని పాటిస్తామని వాగ్దానాలు చేసి, పదునెనిమిది జట్టులుగా కూడి, పురాతన సంప్రదాయ బతుకమ్మ పాటలతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయినిలు పాటల్ని పాడుతూ, కోలాటం వేస్తూ, శాస్త్రీయ. సాంప్రదాయ నృత్యరీతులతో ఆట, పాటలతో బతుకమ్మ వేడుకల్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు. స్త్రీలు, బాలికలు గౌరమ్మకి నైవేద్యం పెట్టి పాఠశాల సిబ్బందికి విద్యార్థులకు ప్రసాద వితరణ చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.డి. బాబా తెలిపారు. ముఖ్య అతిథి డా.గౌరు తిరుపతి రెడ్డి చేతుల మీదుగా సాంప్రదాయబద్ధంగా పెద్దగా అలంకరిం చిన బతుకమ్మలకు పాటలు పాడి ఆడిన ఉత్తమ సమూహాలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.డి.బాబా, వైస్ ప్రిన్సిపాల్ కూనూరు రవి కిరణ్, స్టాఫ్ ఇన్ చార్జీలు, సెలెబ్రేషన్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




టైమ్స్ఆఫ్ వార్త-తొర్రూరు:

స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని తొర్రూర్ ధాతు ఒకేషనల్ కాలేజ్ పరిసరాల ప్రాంగణంలో నిర్వహించారు. మేరా యువ భారత్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు సోమవారం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా తొర్రూర్ మండలం చింతలపల్లి రోడ్డులోని ధాతు ఒకేషనల్ కాలేజ్ ఆవరణంలో మొక్కలు నాటడం, పరిశుభ్రత కార్యక్రమాలను భాగంగా విద్యార్థులచే పరిసరాల పరిశుభ్రత, పరిసరాలలో ఉన్నటువంటి చెత్తాచెదారంను తీసివేశారు. ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, టీచర్ సాగర్, వార్డెన్ మధురిమ, విద్యార్థులు తమ పరిసరాలను పరిశుభ్రంగా చిన్నతనం నుంచే శుభ్రం చేసుకోవడం నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ వాలంటీర్ ఎన్.రమేష్, సురేష్, మండల ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వృద్ధులను గౌరవించాలి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి అధ్యక్షతన సోమవారం 42 వ డివిజన్ లోని మాలవాడ అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వారోత్సవాల సమావేశంలో మాట్లాడుతూ.. వృద్ధులను గౌరవించా లని, చిన్నపిల్లల లాగా చూసుకోవాలని, వారి అవసరాలను మనమే తెలుసుకొని తీర్చాలని, వారిని మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పెట్టరాదని, మన పిల్లలకు చిన్నప్పటి నుండే పెద్దలను గౌరవించడం అభిమానించటము నేర్పాలని, తల్లిదండ్రుల ఆస్తి అనుభవిస్తూ వారిని ఇబ్బంది పెట్టినచో వారి ఆస్తిని మళ్లీ స్వాధీనం చేసుకునే అధికారము వారికి ఉందని తెలిపారు. వృద్ధులకు సమస్యలు ఏమైనా ఉంటే 14567 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని సూపర్వైజర్ రమాదేవి తెలిపారు. అనంతరం వృద్ధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉర్సు సెక్టార్ అంగన్వాడి టీచర్లు జ్యోతి రాణి, వినీత, యశోద, అనిత, నజీమా, మమత, జయ, అంగన్వాడీ పర్యవేక్షణ కమిటీ సభ్యులు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066